రవీంద్ర గోలు కవరింగ్ వర్క్స్
బంగారు కవరింగ్
సాధువైనది

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 156

విజయవాడ, శుక్రవారం 6—9—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

కె. పోత్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

ఆహారధాన్యాల సక్రమ సరఫరాకు గ్రామాలలో చౌకడిపోల స్థాపన

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై శ్రీ వి. బి. రాజు ప్రకటన

రేషనింగు అమలు జరిపే అవసరం కల్పించవద్దని వర్తకులకు మంత్రి విజ్ఞప్తి

మిగులు జిల్లాలనుంచి మరి 75 వేల టన్నుల సేకరణ:

4 నెలలవరకు పుష్కలంగా బియ్యం సప్లయి:

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 5:

ఆంధ్రప్రదేశ్ లో తీవ్ర ఆహారపరిస్థితి సంభవించి, ధరలు పెరుగుతున్న దృష్ట్యా ఆహారధాన్యాలను సక్రమంగా సరఫరా చేసేందుకు వీలుగా వేలాది గ్రామాలలో చౌకదుకాణాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర రెవిన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో పై విషయాన్ని తెలుపుతూ ప్రకటన చేశారు.

రాష్ట్రంలో వ్యవసాయపు పనులకు అవరోధం కలిగినందువల్ల ఉత్పన్నమైన చిక్కులను అధిగమించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలను ఆయన వివరించారు.

గ్రామాలలో చౌకడిపోలను స్థాపించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు పంపబడినవి. నిర్ణీత ధరలకు ఆహార ధాన్యాలను సక్రమంగా పంపిణీ చేయడానికి గ్రామ సర్పంచ్,పట్వారీ (గ్రామాధికారి)లు వ్యక్తిగతంగా బాధ్యత వహించేటట్లు కూడా కలెక్టర్లకు ఆదేశాలు పంపారు. గ్రామాలలో నెలకొల్పే చౌకడిపోలకు బియ్యం, జొన్న, పైదా తగినంతగా సరఫరా చేసేటట్లు చూడాలని ఉత్తర్వులు పంపబడినవని.

సెప్టెంబరునుంచి డిసెంబర్ వరకు సమృద్ధిగా సరఫరా చేయడానికిగాను ప్రభుత్వ గిడ్డంగులలో 137 వేల టన్నుల బియ్యం నిల్వలు కలవని శ్రీ రాజు తెలిపారు.

గోధుమలు పుష్కలంగా లభిస్తున్నందున వినియోగదారులు కొంత భాగం గోధుమలను కూడా తీసుకొనడం ద్వారా ప్రభుత్వానికి సహకరించి, ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించడంలో తోడ్పడగలరన్న నమ్మకం ప్రభుత్వానికి కలదని ఆయన అన్నారు.

50 వేలకటన్నుల జొన్న, 13 వేల టన్నుల పైదా విడుదల చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినదని, పైదా ఇప్పటికే సరఫరా అవుతున్నదని 37 వేల టన్నుల జొన్న విడుదలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు చేసినదని శ్రీ రాజు పేర్కొన్నారు.

వర్తకులకు హెచ్చరిక

ధరలను తగ్గించడంలో వర్తకులు సహకరించకపోతే రేషనింగు, కంట్రోల్స్ తిరిగి ప్రవేశపెట్టవలసిన స్థితి ఏర్పడగలదని రాష్ట్రమంత్రి హెచ్చరించారు.

బియ్యంపై రేషనింగు రద్దుచేసి, స్వేచ్ఛా వ్యాపారానికి అనుమతి ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వం నిర్వహిస్తున్న రేషన్ దుకాణాలకు రేషనింగు కాలంలో సరఫరా చేసిన మొత్తాలనే సరఫరా చేయడం జరుగుతుందని స్వేచ్ఛా వ్యాపారం గల మార్కెట్‌లో ధరలను అదుపు చేసే ఉద్దేశంలో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంటున్నదని ఆయన వివరించారు.

నెలకు 200, అంతకు లోపు రాబడి వచ్చే స్వల్పాదాయ వర్గాల వారు నాలుగు యూనిట్లకు మించితే ఒక యూనిట్ మినహా మిగతా యూనిట్లకు రేషన్ పొందవచ్చును. హెచ్చు ఆదాయవర్గాలవారు తమ రేషన్ కార్డులలో వున్న కోటాలో సగభాగం పొందవచ్చును. ఈ పద్ధతి వెంటనే అమలులోకి

(మిగతా 3 వ పేజీలో)

రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఈ నెల 3 వ తేదీన బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగినప్పుడు, గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు స్వాగతం చెప్పినప్పటి దృశ్యం.

ఆంధ్రలో ఎరువులకర్మాగారం: త్వరలోనే కేంద్రం నిర్ణయం

మంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి: కొత్తగూడెంలోనో రామగుండంలోనో ఫ్యాక్టరీ ఏర్పాటయ్యే అవకాశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ రంగంలో ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పడానికి సంబంధించిన ప్రతిపాదనపై భారత ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయాన్ని తీసుకొంటుంది.

అశోక్‌మెహతా రాజీనామా అనంతరం పెట్రోలియం, రసాయనాలశాఖను స్వతంత్రంగా నిర్వహిస్తున్న శ్రీ కొత్త రఘురామయ్య ఈ విషయాన్ని నే డిక్కడ ఆంధ్ర పత్రిక ప్రతినిధికి తెలియజేశారు.

ఎరువుల కర్మాగారాన్ని కొత్తగూడెంవద్దగాని, రామగుండంవద్దగాని నెలకొల్పాలని భారత ఎరువుల సంస్థ పరిశీలక బృందాలు సిఫారసు చేసిందని ఆయన చెప్పారు. ఈ బృందాల నివేదికలను తమ మంత్రిత్వ శాఖ చురుకుగా పరిశీలిస్తోందన్నారు.

బృందాల సిఫారసులపై కేంద్రం తన నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటించగలదని ఆయన వెల్లడి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పవలసిన ఆవశ్యకత కేంద్రానికి నచ్చజెప్పబడినట్లు తెలియవచ్చింది

ఇస్తాన్‌బుల్, సెప్టెంబరు 5: నల్ల సముద్రం కోస్తాలోని బార్టిన్ పట్టణంలోనూ, ఆ పరిసరాలలోని ఆరు గ్రామాలలోనూ 3వ తేదీన సంభవించిన భూకంపం మూలంగా మరణించిన వారి సంఖ్య 27కు పెరిగింది.

చైనాతో చర్చలకు భారత్ సిద్ధమే

అయితే సక్రమమైన వాతావరణం నెలకొనాలని ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:

సిఅయిన వాతావరణం, సరైన పరిస్థితులు నెలకొన్నప్పటంలో చైనాతోగాని, మరే ఇతర దేశంతోగాని, చర్చలు జరపడానికి భారత్ సదా సంసిద్ధమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ప్రకటించారు.

విదేశ పత్రికా విలేఖరుల సంఘం తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో శ్రీమతి ఇందిరాగాంధి కొన్ని ప్రశ్నలకు జవాబు చెబుతూ, చైనాతో సంప్రదింపులకు భారత్ ప్రయత్నించ లేదన్నారు.

ఎలాంటిది సరైన వాతావరణమని మీరు భావిస్తున్నారని ప్రశ్నించగా, పెకింగ్‌లోని భారత దౌత్య కార్యాలయంపై రాళ్లు రువ్వబడుతూ చైనాతో నెలకొన్న మొత్తం సాంస్కృతిక విస్తృత వాతావరణం మైత్రీ పూర్వక చర్చలకు దోహదం కాదని ప్రధాని బదులు చెప్పారు.

ఒక ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, ప్రస్తుతానికి పెకింగ్‌కు రాయబారిని పంపే ఉద్దేశం భారత్‌కు లేదని అన్నారు.

చెకోస్లొవాకియా పరిణామాలపై ప్రశ్నలకు ప్రధానమంత్రి సమాధానం చెబుతూ, ఈ సంక్షోభం ప్రచన్న యుద్ధ వాతావరణాన్ని పునః సృజించినదని, పరిస్థితులు మెరుగు పడేది లేనిదీ తాను చెప్పజాలనని పేర్కొన్నారు.

చెకోస్లొవాకియాలో దరిమిలా ఏర్పడిన సంఘటనలు భారత్ మరొక విధమైన వైఖరి అవలంబించి ఉండవలసిందని ఋజువు చేయలేదన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొని ఉన్నట్టు భద్రతా మండలిలో ప్రసంగాలవల్ల స్పష్టంగా తెలుస్తున్నదని, అయితే అమెరికా అధ్యక్షుడు జాన్సన్, బ్రిటిష్ ప్రధాని విల్సన్‌లు చెబుతున్నదానినిబట్టి ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని సన్నగిల్ల చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఈ పరిణామాలు ఆటంకంకాబోవచ్చని కూడా తెలుస్తున్నదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

పత్రికా సిబ్బంది సమ్మె రిష్కారయత్నం

కాదిల్‌కర్ కృషి విఫలం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 : 45 రోజులుగా వార్తాపత్రికల సిబ్బంది జరుపుతున్న సమ్మెను అంతం చేయటానికి లోక్‌సభ ఉపసభాపతి శ్రీ కాదిల్‌కర్ చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు నేడు ప్రకటించారు.

ముఖ్యమంత్రితో గాడిల్ చర్చలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, నేడు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి.ఆర్. గాడ్గిల్‌తో రాష్ట్ర వాలుగల ప్రణాళిక గురించి చర్చలు జరిపారు.

ఆనందనిలయంలో జరిగిన ఈ చర్చల్లో ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి. రాజు, ప్రణాళిక కార్యదర్శి శ్రీ విఠల్, ఆర్థిక కార్యదర్శి శ్రీ రామన్ పాల్గొన్నారు.

శ్రీ గాడ్గిల్ గౌరవార్థం ముఖ్యమంత్రి నేటి రాత్రి విందు చేశారు.

హైదరాబాద్, సెప్టెంబరు 5 : శ్రీ లుమ్మపల్లి రామలింగేశ్వరరావు వ్రాసిన 'బ్రహ్మవిద్యా వ్యాఖ్యాన సింహావలి' అనే గ్రంథాన్ని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సెప్టెంబరు ఆరవ తేదీన నల్లగుంటలోని భృంగేరీ శంకరమఠంలో ఆవిష్కరిస్తారు.

కేంద్ర సిబ్బంది రెక్కలు :

వచ్చేవారంలోనే కీలకమైన చర్చలు

వారో వేతనసంఘం నియామకానికి ఉద్యోగుల వర్గాల ప్రాతికూల్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : ఈ నెల 19న కేంద్ర సిబ్బంది జరుపదలచిన సమ్మెను నివారించే దృష్ట్యా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సిబ్బంది ప్రతినిధులకు, కేంద్రమంత్రివర్గం ప్రతినిధులకు మధ్య వచ్చే వారంలో అతిముఖ్యమైన చర్చలు జరుగ గలవని భావిస్తున్నారు.

దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ గతరాత్రి చేసిన ప్రకటనలో రాజీ ధోరణి కన్పించింది. చర్చలకు ఆ ధోరణి దోవదీసేదిగా ఉంది. చర్చలలో అనుసరించవలసిన వైఖరిని నాయకులు రూపొందించుకొంటున్నారు.

మరొక వేతన నిర్ణయ సంఘం ఏర్పాటుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చేసినట్లు చెప్పబడుతున్న ప్రతిపాదన ఆమోదయోగ్యం కాదని ఉద్యోగుల ప్రతినిధులు అంటున్నారు.

ఇది కాలహరణానికి దారితీసేచర్య అనివారు వ్యాఖ్యానించారు. ఉద్యోగులు కోరుతున్న కోరికల్లో అతి ముఖ్యమైనది అవసరం ప్రాతిపదికగా కనీసవేతనం పెంచటం. ఈ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్, దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ యిద్దరూ కూడా ప్రత్యేకంగా ఈ కోర్కెను నిర్దాక్షిణ్యంగా త్రోసిపుచ్చారు. నరేంద్ర గడ్కిల్ కమిషన్ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తోందని వారు బయటపడ్డారుగనే కేంద్ర సిబ్బంది కమిషన్ నివేదికలు వచ్చే ఏడాది మార్చినాటికి అందగల వనుకొంటున్నారు. అంటే పరిష్కార త్వరితానికి నివేదించే ఏ విధంగానైనా దానిని (అవసరం ప్రాతిపదికగా గల వేతనం)చేర్చాలనిఉద్యోగులంటున్నట్టు బయటపడుతున్నారు.

ప్రస్తుత పరిస్థితిలో వ్యవహరించే పూర్తి అధికారాన్ని మంత్రి వర్గం, అంతరంగిక వ్యవహారాల సంఘంలోని శ్రీ చవాన్‌కు గంపించినట్టు తెలుస్తోంది. ఒక ప్రక్క ఉద్యోగులకు సిద్ధంగా ఉంటూ మరోప్రక్క ప్రభుత్వ యంత్రాంగాన్ని స్థంభింపచేసి పనియురాని ప్రభుత్వం కృతనిశ్చయానికి వచ్చినట్లు తెలిసింది.

—:o:—

రాజధానిలో అదనపు ఆస్తి పన్ను వసూలుపై స్టే

హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాదు, సెప్టెంబరు 5: హైదరాబాద్ నగర పాలక సంఘంచే పెంచబడిన ఆస్తిపన్ను వసూలు చేయకుండా చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిన్నటాత్కాలిక స్టేఉత్తర్వు జారీ చేసింది.

గృహ యజమానులు అభ్యంతరాలు లేవనెత్తినవి అవకాశమివ్వకుండా తమ గృహాలపై పన్ను మదింపు చేయడాన్ని సవాలు చేస్తూ హిమతుల్ నగర్ రెట్‌పేయర్ల సంఘందాఖలు చేసిన రిట్ పరిభాషలోపై హైకోర్టు పై ఉత్తర్వు జారీ చేసింది. (యు. ఎన్. ఐ)

—:o:—

ఆంధ్రప్రభుత్వం ఋణ సేకరణ పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యమించిన 11 కోట్ల రూపాయలు ఋణం పూర్తిగా నిన్నటితో సమకూరింది.

జంట నగరాలు:

రేషన్ డిపోల్లో విధిగ బియ్యం సప్లయి

ప్రభుత్వం కొత్త ఉత్తర్వు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : జంట నగరాలలో బియ్యంధర పెరగడంవల్ల రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు తన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు.

మంత్రి శ్రీ రాజు నేడు విలేఖరులతో ప్రసంగిస్తూ, వాడకందార్లకు అవసరమైన బియ్యాన్ని ప్రభుత్వం చాలవరకు సప్లయి చేస్తున్నప్పుడు, మామూలు మార్కెట్‌లో ధరలు పెరుగుతూ పోవడం తమకు అర్థం కావడం లేదన్నారు. కార్డులు పుచ్చుకొనేవారికి సప్లయికిగాను రేషన్ డిపోలకు ప్రతినెల సన్నబియ్యం, ముతక రకాలు 8 వేల టన్నుల చొప్పున ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేస్తున్నది.

రేషనింగ్ అమలులో ఉన్నప్పుడు బియ్యం సప్లయి 11,500 ల టన్నులు మాత్రమే. అంటే నాటి, నేటి సప్లయిల తేడా 3500ల టన్నులు మాత్రమే. కనుక మామూలు మార్కెట్‌లో ధర పెరుగుదల సహేతుకం కాదు. ఏవో లోపం ఎక్కడో ఉన్నందుననే ధరలు పెరగడం సంభవిస్తున్నది అని రెవిన్యూ మంత్రి అన్నారు.

కార్డులు ఉన్నవారికి విధిగా సప్లయిలు చేసితీరాలని ఉత్తర్వులు రేషన్ డిపోల వారికి జారీచేయడం జరిగిందన్నారు.

"కార్డులు ఉన్నవారు తమకోటా బియ్యం యిప్పుడు నిర్ణయించిన ప్రకారం యికనుంచి ఒక హక్కుగా పొందవచ్చు. ఇందుకు భిన్నం జరిగితే వెంటనే రేషనింగ్ ప్రధాన అధికారికి వారు ఫిర్యాదు చేయవచ్చు" అని అన్నారు.

లిండిగింజల ధరలు తగ్గించడంలో వంట నూనెల వ్యాపారులు తగురీతి సహకరించనందువల్ల కంట్రోల్స్, రేషనింగ్ తిరిగి విధించవలసిన పరిస్థితి వచ్చిందని కూడా శ్రీ రాజు ఆగ్రహంతో ప్రకటించారు.

గత మూడునెలలుగా నూనెలు కురుస్తున్నప్పుడు వివిధచిల్లాలనుంచి నాణ్యతలు వచ్చాయని, పంటలకు ఇవి సంతరకు దోహదకారిగా ఉంటాయనేది అప్పుడే చెప్పడం కష్టమని ఆయన పేర్కొన్నారు.

రేపే ఉదయం ఆటతో ప్రారంభం
విజయవాడ.. శ్రీనివాసమహల్‌లో!
బిశ్వజిత్.. సన్నా.. బిశ్వజిత్.. పాలెన్
పాలిత్.. నాదిరా.. జానకీకర నటించిన
గూఢచారి చిత్రం!
కహాదిన్ కహాంరాత్
ఈస్ట్‌మన్ కలర్
మ్యూజిక్ ఆర్.డి.బర్మన్
డైరెక్షన్ జి.పి.సిప్పీ
సెన్సేషనల్ బిగ్ హిట్!

పన్నెండేళ్ల కొకసారి వచ్చేది పుష్కరం!
విజయవాడ నగర మధ్యనంలో
కృష్ణాపుష్కరం ఎగ్జిబిషన్
మీ ఉత్పత్తులను ప్రదర్శించుటకు
అమ్మకమునకు అపూర్వ అవకాశం!
35 స్పెషల్ క్లాస్ స్టాల్స్ | 157 "ఎ" క్లాస్ స్టాల్స్
218 "బి" క్లాస్ స్టాల్స్ | 60 "సి" క్లాస్ స్టాల్స్
కలిగి, టెలివిజన్, పిల్లల రైలు, వినోద కార్యక్రమములు కూడా చాలా కలవు.
60 లక్షల యాత్రికులు రాగలరనే ఆంచనాతో పుష్కర సందర్భంగా ప్రభుత్వంచే ప్రత్యేక బస్సులు, రైళ్ల నడపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఎగ్జిబిషన్ గ్రౌండ్సుకు అతి సమీపంలోనే పుష్కర ప్రత్యేక బస్‌స్టాండ్ ఏర్పాటుచేస్తున్నారు.
మీ స్టాల్సును బుక్ చేసుకోండి!
ఈ సదవకాశమును సద్వినియోగపరచుకోండి!
కె. రాజగోపాల్ ప్రసాద్ & కంపెనీ
'శ్రీరామనివాస్', సిడిగుడిబారివీధి, సెవరంగ్ థియేటర్ వద్ద
విజయవాడ - 2.
గ్రూప్: "EXHIBITION"
SUVARNA

ఈ భూతం చేసిన మాయలో
సృష్టించిన వింతలో కలిసిన
మనుషులు విధ్వంసం చేసిన వికోధులు
కనివినీ ఎరుగని విధంగా పునర్జీవం చే
విచిత్ర చిత్రం
జైనీ సమర్పణం
బస్తీలో భూతం
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: M.V. రామన్ పూర్ణా ఎలక్ట్రిక్

నీవు లేక నిముషమైన నిలువజాలనే—
నీవు కాదా ప్రేమ నాలో విరియ జేసినది.
సెప్టెంబర్ 13 విడుదల
JAYANTHI PICTURES జయంతి పిక్చర్స్
భాగ్యచక్రము
నిర్మాత కె.వి.రెడ్డి (B.Sc.Hons) నిర్మాత పి.యస్.రెడ్డి

సి.పి.డబ్ల్యు.డి. హైదరాబాదు

లింగంపేట సివిల్ ఏవియేషన్‌నందు నివాస వసతులు నిర్మించు పథకము క్రింద I వ టైపు నివాసగృహములు 4 నెంబర్లు—లోపైపు పీటి నళ్లయి మరియు శౌచకూపరీ యేర్పాట్లతోసహా నిర్మించుటకై ఎక్సిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్, సిపిడబ్ల్యుడి, సుల్తాన్‌బజార్, హైదరాబాద్—1వారిచే 25—9—68తేదీ వరకు సీలువేసిన అయిటము రేటు టెండర్లు అందుకొనబడును. ఎస్టిమేటు ఖరీదు రు. 42,825/—టెండరు ఫారము ఖరీదు రు. 5. ఇతర వివరములకు 11—9—68 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరదమైనది.

davp. 635(477)/68

హలో మిత్రోపతి

ఇంగ్లీషులోతెలుగులోను హోమియోపతి వైద్యంపై పొస్టల్ కోర్సులు అభ్యసించుట కు ఇనిమిత్కిలి ఉపయోగపడును. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, స్ట్రేంగర్సుపేటి, మద్రాసు—1.



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటననెం. 14(1968-69)

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఉద్యోగములందు 22 మందిని, అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఉద్యోగములో ఒకరిని, లేబరేటరీ అసిస్టెంటు మరియు లేబరేటరీ టెక్నీషియనులగా యిద్దరిని, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ సబార్డినేట్ సర్వీస్‌నందు సరాసరి రిక్రూట్‌మెంటుద్వారా ఎన్నుకొని నియమించుటకై, అర్హులైన వారినుండి 3—10—1968 తేదీ సాయి 5 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఉద్యోగములో ఒకటియు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఉద్యోగములు 22 లో 14వన్ను తెలంగాణా ప్రాంతంలో 15 యేండ్లు అంతకుపైన నివాస అర్హతలుగల అభ్యర్థులకు కేటాయింపబడినవి.

అర్హతలు : ఈ క్రింద వివరించిన (విదేశీ లేక స్వదేశీ)అర్హతలు లేక వాటికిసమాన అర్హతలు ఉండవలెను. (i) ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్:— యే యూనివర్శిటీనుండి గాని జూలజీలో రెండవతరగతి బి.ఎస్.సి. (ఆనర్స్), ఎం.ఎస్.సి., లేక ఎం.ఎ., (ii) అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫిషరీస్:—(i) ఇండియా ప్రభుత్వముచే నడుపబడుచున్న ఇన్‌లాండ్ లేక మెరైన్ ఫిషరీస్ పూర్తి కోర్సు విజయవంతముగా పూర్తిచేసి యుండవలెను. లేక (ii) రాష్ట్రమందలి పారిశ్రామిక్ నుండి ఫిషరీస్ టెక్నాలజీ అండ్ నేవిగేషన్‌నందు డిప్లమా లేక (iii) (ఎ) జూఆలజీ మెయిన్ లేక సబ్సిడియరీగా బి. ఎ. లేక బి.ఎస్సి. డిగ్రీ పొందియుంటూ మరియు (బి) అర్థమెటిజంగో సామర్థ్యము మరియు టైప్‌రైటింగ్ పనులకు తగిన శారీరక దారుఢ్యము కలిగియుండవలెను. (iii) లేబరేటరీ అసిస్టెంటు:— యే యూనివర్శిటీ నుండి గాని జూ ఆలజీ ప్రధాన సబ్జక్టుగా పొందిన బి.ఎ. లేక బి.ఎస్సి. డిగ్రీ.

వయస్సు: తేదీ1—7—1968నాటికి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్‌నకు 18 యేండ్లకు పైన 27 యేండ్లకు లోపుగను; అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ 18యేండ్లకు పైన మరియు (i) పైన తెలిపిన (i) మరియు (ii) అర్హతలు గలవారికి 27 యేండ్లకు లోపుగను, మరియు (ii) యితరులకు 25 యేండ్లు వుండవలెను. లేబరేటరీ అసిస్టెంటు: 18 యేండ్లకు పైన మరియు 25 యేండ్లకు తక్కువ. **గమనిక:** పైచెప్పిన వయో పరిమితులు విషయములో మినహాయింపులు పొందగల వ్యక్తుల వర్గములు కమిషన్ వారి "అభ్యర్థులకు సలహాలు వగైరా"లలో స్పష్టంగా తెలపబడియున్నవి. **జీతము :** ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్: రు. 180—7½—210—10—290—15—350 అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్: రు.110-4-130-5-150-7½-180 ఎస్. ఎస్. టి. & ఎస్. డిప్లమా హోల్డర్లకు ప్రారంభములో నెలకు రు. 145 వంతున యివ్వబడును. లేబరేటరీ అసిస్టెంటు : రు. 110—4—130—5—150—7½—180.

పూర్తి వివరములు మరియు దరఖాస్తు ఫారము కావలసినవారు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారినుండి ఉద్యోగము పేరు తెలుపుతూ అభ్యర్థన పంపి పొందవచ్చును. ఆ అభ్యర్థనతో పాటు 17—8—1968 తేదీన లేక అటు తరువాత అసిస్టెంట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌వారికి చెల్లింపబడునట్లుగా 0-50 పైసల స్టాంప్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరుమ్ను మరియు 25 పైసల స్టాంపు అంటించిన స్వంత చిరునామాగల 25cm × 10cm పైచిన్న కవరును జతపర్చి పంపవలెను. సరిగా పూర్తి చేయని అభ్యర్థనలు పరిశీలింపబడవు.

తెల్లమచ్చలకు ఉచిత వైద్యము

ఒక్కసారిమాత్రమే ఆయుర్వేద ఆవుషధము "SWETARI" తెల్ల మచ్చలను కొద్ది రోజులో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క ప్యాకెట్ ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి.

Sri Krishna Chandra Vaidya
(A.P.D.) P.O. Katrisarai (Gaya)

EDUCATIONAL

AccountTest Andhra pradesh. for Executive Officers, SubordinateOfficers Parts: I, II; P.W.D. Headmasters, Deputy Inspectors Tests & Zilla Parishad Tests. Postal tution offered. Previous years Questions/Answers & Summaries also available for above Tests. Apply Account Test Institute, Madras-8.

ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ నెంకు10/— వంతున అతి సులభ వాయిదాలలో ప్రపంచ ఖ్యాతిగాంచిన వరల్డ్ వాయిస్ పోర్టబుల్ 3 బ్యాండ్ జపాన్ మోడల్ ప్రతి పల్లెకు, పట్టణానికి సంపగలము. నేడే వ్రాయండి.

ALL WORLD AGENCY
Kalyanapura, Delhi-6

అదృష్ట జీవితమున్నదా ?

తెలుగువారేవారు పోస్టుకార్డుపై ఒకవందు పేరు, సుమారు వయస్సు,కార్డువ్రాసే చైనా, పూర్తి పేరు, అడ్రసులో వ్రాసి పంపండి. కేరళ జ్యోతిషశాస్త్ర ప్రకారము వ్యాపారం,ఉద్యోగం, వ్యవహారములు, వివాహం, సంతానం, స్త్రీసుఖములు, లాటరి, అదృష్ట ఘడియలు, దూరయాత్రలు వగైరా వివరములు 12 నెలలకు క్లుప్తముగా వ్రాసి రు. 2.75కు వి.పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతిచెందిన—

ఎం. షరీఫ్ జ్యోతిషి, 2వ లైను, పొత్తూరువారితోట, గుంటూరు—1 (ఎ.పి.)

విశాఖపట్నం ప్రి. డి. మున్సిఫ్ కోర్టులో
O. S. 15/67
The Municipal Council, Visakhapatnam, represented by its Secretary —వాది
M. S. Prakash — పరివాది
SUIT N TIDE

ఈ నెంబరు వాదిగార్కి ప్రతివాది విశాఖపట్నంలోగల ఇంటిపైన రాతలేసిన ఇంటిపన్ను రు. 2462—57లకుగాను దానాతేగా నోటీస్ నిమిత్తం 16—9—68తేదీకి వాయిదాపేరికి. అందుకు ఆక్షేపణ యున్నయెడల తెలియపర్చు కోవలెను. వి. శ్రీరామమూర్తి, 17—8—68 వాది తరపు అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పశు సంవర్ధక శాఖ

టెండరు నోటీసు

మహానంది ప్రభుత్వ పశువుల ఫారము సూపరింటెండెంటు మహానందిగార్కి2000 వేల టన్నుల పచ్చిక (నేంద్ర, పింజరగడ్డి) ప్రభుత్వ పశువుల ఫారం అవసరముల్ సన్నయి చేయుటకుగాను, 13—9—68తేదీ సాయంత్రము 3—00 గంటలవరకు సీలు వేయబడిన టెండర్లు సూపరింటెండెంటు, ప్రభుత్వ పశువుల ఫారం, మహానందివారిచే అంగీకరింపబడును. అదే సాయంత్రము 4—00 గంటలకు కమిటీవారిచే టెండర్లు తెరువబడును. ఒక్కొక్క టెండరు ఫారము 1 కి రు. 5—15 సూపరింటెండెంటు ఆఫీసు నందు చెల్లించి గాని, లేక మనియార్డరు ద్వారాగాని సంపించి టెండరు ఫారము మరి ఇతర వివరములు పొందవచ్చును. టెండరు ఫారములు 13—9—68 ఉదయము 10 గంటలవరకు మాత్రము యివ్వబడును. పచ్చిగడ్డి సన్నయి చేయవలసిన వెంట ఎస్టిమేటు మొత్తము ఖరీదుపైన 2.5% సొమ్మును సబ్‌ట్రెజరీలో III Deposits and advances (Deposits not bearing interest) Departmental and Judicial deposits civil deposits Revenue deposits Earnest money deposits అను భాగాకు చెల్లించి పొందిన చలాను టెండరుకు జతపరచి పంపవలయును. చలాను జతపరచని టెండర్లు అచ్చితముగా నిరాకరించబడును. టెండర్లు సంధ్యాల వెలరినరీ ఆసుపత్రివద్ద 13.9.68 సాయంత్రము 3 గంటలవరకు తీసుకొని అదే దినము 4 గంటలకు కమిటి వారిచే టెండర్లు లేక వారి ఏజంట్లు సమక్షములో తెరువబడును.

షరతులు

1. పచ్చిక 2000 టన్నులు 31.12.68 తేదీలోగా పూర్తిగా సన్నయి చేయవలెను.
2. మహానంది ప్రభుత్వ పశువులఆవరణలో పచ్చిక రోల్ సన్నయి చేయవలయును.
3. కడిజయము పొందినవారి టెండర్లు అగ్రిమెంటు వ్రాసి యిచ్చుటకు ముందు ఫారత్తు క్రింద 2½% ఎస్టిమేటు మొత్తమును చెల్లించవలయును.
4. సన్నలు చేయు గడ్డిలో నేంద్ర, పింజరత్వ యితర పచ్చికలు తీసుకొనబడవు.
5. పచ్చిక సంధ్యాల ఫారెస్టు రేంజిలో కోయుటకు సంధ్యాల జిల్లా ఫారెస్టు వారివద్దనుండి పర్మిటు యిస్తింపబడును.
6. సంతకరతులు సూచనలు.

వివరములు: 2000 టన్నుల పచ్చిక సన్నయి చేయుట.
ఎస్టిమేటు మొత్తము: రు. 1,20,000.
టెండరు డిపాజిట్టు: రు. 3,000/—

సూపరింటెండెంట్,
గవర్నమెంటు పశువుల ఫారము, మహానంది.

సమ్మె నిర్ణయంపై పునరాలోచన

కేంద్ర ఉద్యోగులకు చవాన్ విజ్ఞప్తి: చర్చలకు సర్వదా సిద్ధమని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 : కేంద్ర ఉద్యోగులు కోరుతున్న ప్రధానమైన కోర్కెలు సమ్మెకు దారితీయరాదని భావించి సెప్టెంబరు 19న ఉద్దేశించిన లాంఛన సమ్మెపై పునరాలోచన జరుపవలసిందిగా దేశ వ్యవహారాలమంత్రి శ్రీ చవాన్ నిన్న ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల ప్రతినిధులను కలుసుకుని చర్చలు జరుపుటానికి సదా సిద్ధంగా ఉన్నట్లుకూడా ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అవసరంప్రాతిపదికగా వేతనంఅన్నకోర్కెలో సూపర్‌ఉద్యోగులకోర్కెలుపరిశీలించటానికిమాని ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జాతీయ కార్మిక సంఘం పరిశీలిస్తున్నదనీ, ఈ సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనుం ఇచ్చి పరిశీలిస్తుందనీ శ్రీ చవాన్ ప్రకటించారు.

కార్మికశ్రేయస్సుదృష్ట్యా పారిశ్రామికవివాదాలపరిష్కార సాధనకేగాక, కేంద్రప్రభుత్వ విభాగాలను స్తంభింపజేసి ప్రజలకు సేవచేసే అత్యవసర సర్వీసులను నిలిపివేసేందుకు సెప్టెంబరు 19 న ఒకరోజు సమ్మెలో పాల్గొనవలసిందిగా కేంద్రప్రభుత్వోద్యోగులను సమ్మె నిర్వాహకులు కోరుతున్నారని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

శ్రీ చవాన్ నిన్న జారీచేసిన ఒక ప్రకటనలో యీ క్రిందివిధంగా పేర్కొన్నారు :

"సెప్టెంబరు 19 న ఉదయం ఆరు గంటలనుండి 24 గంటలసేపు సమ్మెచేయాలని కేంద్రప్రభుత్వోద్యోగులలో అనేక వర్గాలవారు పథకం వేశారు. ఆ తరువాత నిరవధికసమ్మె కొనసాగించగలమన్న హెచ్చరికగూడా కనబడుతున్నది.

"సమ్మెకు కారణంగా పది కోర్కెలు పేర్కొనబడినవి. అయితే వాటిలో రెండు కోర్కెలకే అధికప్రాధాన్యం యిస్తున్నారు. ఆ రెండు కోర్కెలలో మొదటిది అవసరం ప్రాతిపదికగా వేతన నిర్ణయం, రెండవది కరువుభత్యాన్ని వేతనంతో కలపటం. చర్చలలో ఒప్పందం కుదరలేదనుకుంటే సంయుక్త సంప్రదింపులవ్యవస్థ నియమావళి ప్రకారం యీ రెండు అంశాలను పరిష్కర్తృత్వానికి నివేదించలేదనికూడా ఒక ఆరోపణ వచ్చింది.

"ఈ రెండు సమస్యలలోనూ రెండవ దానినిగూర్చి ముందు వివరిస్తాను. వేతనంలో కరువుభత్యాన్ని విలీనంచేసే సమస్యపై సంప్రదింపులు జరపవద్దనేనీ, అవసరమైతే పరిష్కర్తృత్వానికి నివేదించవచ్చునని కేంద్ర ప్రభుత్వం పదే పదే చెబుతున్నది. దీనిని నేను యిప్పుడు పునరుచ్చరిస్తున్నాను.

"ఇక అవసరము ప్రాతిపదికగా వేతనం నిర్ణయించే సమస్యవున్నది. దీనిలో విస్తృత,ఆర్థిక, సాంఘికసమస్యలున్నవిడిమిడిమన్నవి. సాంఘికలక్ష్యంగా పరిశీలిస్తే అవసరంప్రాతిపదికగా వేతనం అందరికీ నిర్ణయించవలసి ఉంటుంది. ఈ విధంగా జరగాలని 1957 కార్మిక మహాసభ నిర్ణయించింది. అయితే అప్పుడుకూడా ఈ సూత్రాన్ని అమలు చేయటంలోగల కష్టాలను గుర్తించారు.

"అవసరం ప్రాతిపదికగా వేతనం సూత్రాన్ని రెండవ వేతన నిర్ణయాన సంఘం విపులంగా పరిశీలించింది. జాతీయ ఆదాయం ప్రాతిపదికగా కుటుంబానికి సాలుసరి ఆదాయం ఎంతో లెక్కగట్టి దానికిసమంజసంగా "అవసర ప్రాతిపదికగా వేతనం" అన్నాం వేతన సంఘం అభిప్రాయపడింది.

"ఏది ఏమైనప్పటికీ ఈ సూత్రం అమలు చేయటంలో దేశంలోని కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలను పక్కకు నెట్టి కేవలం కేంద్ర ఉద్యోగులనే దృష్టిలో పెట్టుకోవటం జరుగదు."

———:o:———

దుర్గాపూర్‌లో 36 మంది కార్మికుల అరెస్టు

దుర్గాపూర్, సెప్టెంబరు 5 : దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో మొన్న రాత్రి కొందరు కార్మికులు అల్లరులు చేసి నిలిపివేసి, వస్తువులను కలిగించిన నష్టంగా 36 మంది కార్మికులను అరెస్టు చేసినట్లు కర్మాగారం అధికారులు ఇప్పుడు పత్రికా ప్రకటన తెలియపర్చారు.

ఈ ఉక్కు కర్మాగారంలోని లోకోమోటివ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు యు.పి.టి.యు.సి.కి అనుబంధమైన హిందూస్థాన్ ఉక్కు కర్మాగార కార్మికులు సంఘానికి చెందినవారని, ఈ కార్మికులు అల్లరులకు పాల్పడి నిలిపివేయడంవల్ల మొత్తం లోకోలన్ మిల్లులు స్థంభించిపోయినవని ఈ ప్రకటన తెలిపింది.

కార్మికులు పని నిలిపి వేయుటమే కాకుండా కావాలని సంఘాలు ఆరోపిస్తున్నవి, వివిధ కొలిమిలు శీతలపరచడానికి వినియోగించే వస్తువు పట్టిపర్తి తలపెట్టారని ఈ ప్రకటన తెలియజేసింది.

అల్లరులకు ప్రాతిపదికపై ఈ సంఘటనకు సంబంధించిన అధికారులను పేరు అడ్డగించారని పేర్కొనింది. అధికారులు పేరు ఎంతగా హెచ్చరించినా పేరు ఖాళీలు చేయనందున పోలీసులు నిలిపివేయడం జరిగింది, సమస్యలు పరిష్కరించుకోవలసిందిగా కార్మికులు పెట్టినందుకు వారిలో 36 మందిని పోలీసులు అరెస్టు చేశారని ఈ ప్రకటన తెలిపింది.

15 కిలోల బంగారం బంగాలం స్వాధీనం

పాలం విమానాశ్రయంలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 : నేడు పాలం విమానాశ్రయంలో ఇద్దరు వ్యక్తులనుంచి 15 కిలోగ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఒక్కొక్కటి పదితులాల బరువుతో బిస్కెట్లమాదిరిలో ఈ బంగారం కలదని దీనిపై స్విస్, బ్రిటిష్ గుర్తులు కలవని తెలుస్తున్నది. దీనివిలువ సుమారు 2,32,500 రూపాయలు. ఈ బంగారం కుమారి శశిజైన్, ఎస్. కె. జైన్‌లనుంచి స్వాధీనం చేసుకుని, వీరిని అరెస్టు చేశారు. వారిక తండ్రిని కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు.

అంతర్జాతీయ దొంగబంగారం రవాణా ముఠాతో వారికి సంబంధం కలదని కస్టమ్స్ అధికారులు అనుమానిస్తున్నారు. త్వరలో మరికొన్ని అరెస్టులు జరగవచ్చు.

ఉత్తర వియత్నాంపై దాడి విరమిస్తే ఏమౌతుంది ?

సాలిస్బరీ ప్రశ్న

పారిస్, సెప్టెంబరు 5 : ఉత్తర వియత్నాంపై అమెరికన్ వారు బాంబులు వేయటం నిలిపివేయటంవలన వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందని పారిస్‌శాంతి చర్చలలో పాల్గొంటున్న ఉత్తరవియత్నాం ప్రతినిధిని నాయకుడు శ్రీ సాలిస్బరీ ప్రశ్నించారు.

"ఉత్తర వియత్నాంపై అమెరికన్ వారు బాంబులు వేయటం నిలిపివేస్తే ఏమి జరుగుతుంది ?" అని అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హారిమన్ మేరీ సూటి ప్రశ్నకు సమాధానంగా శ్రీ సాలిస్బరీ పై విధంగా పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల ప్రచారం గురించి శ్రీ శ్రీ ప్రస్తావించి రిపబ్లికన్‌పార్టీవారు,డెమోక్రాట్ పార్టీవారుకూడా తియ్యటి మాటలు చెబుతూనే వియత్నాం దురాక్రమణ కొనసాగించాలని భావిస్తున్నారని అన్నారు.

దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం సేనలు

దక్షిణ వియత్నాంలో జరిగే పోరాటాలన్నింటిలో దాదాపుగా ఉత్తర వియత్నాం సేనలే ముఖ్యపాత్ర వహిస్తున్నాయనీ, వియత్కాంగ్ గెరిల్లాలు తక్కువ పాత్ర వహిస్తున్నవనీ అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హారిమన్ ఆరోపించారు. దక్షిణ వియత్నాంలో యుద్ధం చేయటంద్వారా ఉత్తర వియత్నాంవారు జెనీవా ఒప్పందాన్ని అతిక్రమించినట్లుకూడా ఆయన అన్నారు అని పి.టి.ఐ. వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఉపాధ్యాయుల జీతనప్రణాళిక పెంపుదలకు కృషిచేయాలి

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కేంద్ర విద్యామంత్రి త్రిగుణసేన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 :

జాతీయ పురోగతి సాధనకు అతిముఖ్యమైన విద్యాభివృద్ధికి దేశ ప్రజలు అంకితం కావాలని కేంద్ర విద్యామంత్రి డా. త్రిగుణసేన్ నిన్న విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆకాశవాణిలో నేటిరాత్రి డా. సేన్ ప్రసంగిస్తూ, విద్యాభివృద్ధికి, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా, ఉపాధ్యాయుల జీవితప్రమాణాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల శ్రేయస్సుకై ఏర్పాటు చేసిన జాతీయసంస్థ గురించి కేంద్ర విద్యామంత్రి ప్రస్తావించి,ఆరు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయబడిన యీ సంస్థ యిప్పుడు బాగా అభివృద్ధి చెందిందని, ఉపాధ్యాయులకొరకు నిధులు సమకూరుచేసి వారికి పంపిణీ చేస్తున్నదని కేంద్ర విద్యామంత్రి పేర్కొన్నారు.

జాతీయ ఉపాధ్యాయ శ్రేయస్సుసంస్థ తన కృషికి గర్వించతగినదనా పాటుపడుతున్నది. అయితే అతిదైన్యస్థితిలోవున్న ఉపాధ్యాయులకు చేస్తున్న యీ సహాయం సముద్రంలో నీటి బొట్టుకన్న పలియున్నది అని ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల హోదా అభివృద్ధి చేయటం గురించి ఆయన ప్రస్తావించి సామాన్య ఉపాధ్యాయుని హోదాను పెంచటానికి చేయవలసినది ఎంతో వున్నదని అన్నారు. విద్యారంగం గురించి యిప్పుడు దొంగచాటు సెరగటం హర్షణీయం. చక్కని ఉపాధ్యాయులు దేనికే చక్కని పాఠశాలలు వుండాలని యిప్పుడు సర్వత్రా అభిప్రాయం ఏర్పడటం సుందరమైనది. ఉపాధ్యాయులకు సాంఘిక హోదా పెంచటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వారిశ్రేయస్సును కొన్ని కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి అని కేంద్ర విద్యామంత్రి అన్నారు.

ఉపాధ్యాయులపట్ల భక్తిశ్రద్ధలను కనబరిచే పురాతన సాంప్రదాయాన్ని కొనసాగనివ్వాలని ఆయన విజ్ఞప్తిచేస్తూ, దీనివలనే యిప్పుడు భారతదేశంలో దీనావస్థలోవున్న విద్యారంగం అభివృద్ధి చెందగలదని డా. సేన్ పేర్కొన్నారు.

రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, రాష్ట్రపతి డా. జకీర్‌హుసేన్ సందేశాలు పంపుతూ, ఉపాధ్యాయుల దైన్య స్థితిని తొలగించడానికి కృషి తోడ్పడాలని కోరారు.

సెప్టెంబరు 5వ తేదీని ఉపాధ్యాయుల దినంగా పరిగణిస్తారు.

ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను తాము గుర్తించినట్లుగా ప్రజలు వారికి ప్రదర్శించాలని అని రాష్ట్రపతి తమ సందేశంలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపర్చటమే మన ప్రధాన లక్ష్యంగా ఉండాలని ప్రధాని తమ సందేశంలో అన్నారు. ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన మర్యాదను కొన్ని సమయాలలో ఇవ్వనందుకు శ్రీమతి గాంధి విచారం వ్యక్తంచేశారు.

———:o:———

ఇరాన్ భూకంప బాధితులకు భారత సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 : భూకంపం వల్ల తూర్పు ఇరాన్‌లో 20 వేల పైన్న ప్రజలు మరణించారు. ఇరాన్‌లో ప్రత్యేక రాయబారి సెప్టెంబరు 7వ తేదీన టెహరాన్ బయలుదేరి వెడుతుంది.

విమానప్రమాదంలో 50 మంది మృతి

19 మంది ప్రయాణీకులు, విమాన సిబ్బందితో వున్న బల్లేరియా విమానం ఒకటి నిన్నరాత్రి నల్లసముద్రంలో

విదున్నా, సెప్టెంబరు 5 :

బల్గేరియా విమానం ఒకటి నిన్నరాత్రి నల్లసముద్రపు రేవు బర్గాస్ సమీపంలో ఆ లిరోయి 50మంది మరణించారని బల్గేరియా అధికారవార్తాసంస్థ నిన్న తెలిపింది.

ఆస్ట్రియా బెల్గ్రేడ్ మధ్య ప్రయాణించే ఇజెడర్ మంచి బయలుదేరిన ఈ విమానం బర్గాస్ విమానాశ్రయంలో దిగడానికి కొద్దిసేపటికి ముందుగా మాయమైపోయింది. ఆ సమయంలో వాతావరణం బాగాలేదు.

మైసూర్ అసెంబ్లీలో గందరగోళం

బెంగుళూరు, సెప్టెంబరు 5 : నిన్న మైసూరు శాసనసభలో గందరగోళం, దుర్భాషలమోత పరస్పర మధ్య ఘర్షణలతో దుర్భిక్ష పరిస్థితిపై జరుగవలసిన చర్చ సుమారు 2 గంటలసేపు నిలిచిపోయింది.

సభ జరుగుట ఒక సభ్యుడు మరొక సభ్యునిపై ఎముకలు చేయడం నాక్కుంటి ఉల్లంఘనకింకు దిగుతుందా ? రాదా ? అన్న అంశం సందేహాలకు దారితీసింది.

ఉపసభాపతి తన రూలింగ్ వాయిదా వేశారు.

దుర్భిక్ష పరిస్థితిపై చర్చకు ఒక తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ప్రవేశపెట్టగానే, శ్రీ సంజగౌడ (స్వ.) రేచి పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ కె. అక్కిపు ఒక బహిరంగ సభలో అనడానికి చేసిన అసంబద్ధకరమైన వ్యాఖ్యానాలపై వాక్కుల సమస్యను లేవదీయడానికి అనుమతి ఇవ్వాలని సభాపతిని కోరారు.

మంత్రి చేసిన వ్యాఖ్యలు తన నియోజక వర్గ ప్రజల మనోభావాలను ప్రదర్శించడం భంగం కలిగించేవిగా ఉన్నవని ఆయన అన్నారు.

ఈ ఆరోపణలను శ్రీ అక్కిపు ఖండించారు. దీనిపై కొంత సేపు గందరగోళం జరిగిన మీదట, దుర్భిక్ష సమస్య ప్రధానమైనదని దానిపై చర్చ కొనసాగించడానికి అనుమతించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు. సభ్యులు యీ విజ్ఞప్తిని పాటించారు.

ఎమెన్ ప్రభుత్వం రాజీనామా

ఎడెన్, సెప్టెంబరు 5 : ఎమెన్ రిపబ్లిక్ సైన్యంలో రెండువర్గాలమధ్య ఘర్షణలు జరిగిన పోరాటం అనంతరం జనరల్ హసన్ అల్ అమ్రి నాయకత్వంగల ఎమెన్ రిపబ్లిక్ ప్రభుత్వం రాజీనామా చేసిందని సానా రేడియో నిన్న తెలిపింది.

కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకు ఈ ప్రభుత్వం అధికారంలో వుంటుందని రేడియో తెలియజేసింది.

శాసనసభ సమావేశం కావాలని జె. ఈశ్వరీబాయ్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు : రాష్ట్ర అనావృష్టి పరిస్థితులను చర్చించి సంక్షోభాన్ని అరికట్టడానికి చర్యలను రూపొందించడానికి శాసనసభను సమావేశపరచాలని రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ విజ్ఞప్తి చేశారు.

రాయలసీమలో బాగా దెబ్బతిన్న తెలంగాణా అవసరాలను చర్చించడానికి ప్రాంతీయ సంఘం సమావేశం కావాలని ఆమె అధ్యక్షుడికి విజ్ఞప్తి చేసింది.

నీరు, పశువులకు రేకపోవడంవల్ల పశువులు దెబ్బతింటున్నాయనీ, పైర్లు నష్టమైనాయని ఆమె అన్నారు.

నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో పనరులు తగ్గుదల

వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధుల బృందం భావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 : నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో వనరులు బాగా తగ్గిపోనున్నవని ప్రణాళిక సంఘం వివిధ మంత్రిత్వ శాఖల ప్రతినిధులతో నిర్వహించిన బృందంలో పాల్గొన్నారు.

ప్రణాళిక సమాచారంలో ఈ వనరులు 16000 కోట్ల మేరకు ఉండవలసిన అవసరం, రాష్ట్రాలు కేంద్రం రంగంలో వనరులు 12800 కోట్ల రూపాయలు మాత్రమే అందే సూచనలు ఉన్నట్లు ఈ బృందం అంచనా వేసింది.

ఈ బృందంలోని ఆర్థిక శాఖ ప్రతినిధి ఈ అంచనాలుకూడా అంగీకరించక ఈ మొత్తం ఇంకా తగ్గిపోగలదని పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వరంగంలో 16000 కోట్ల రూపాయలలోగాను, సంయుక్తరంగంలో7750కోట్ల రూపాయలు పోగా మొత్తం ఖర్చు ప్రణాళికకు 23750 కోట్ల రూపాయలలో అయిపోవాలని ముసాయిదాలో పేర్కొన్నారు.

సమాచారం మేరకు పెంచవలసిన కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేస్తున్న పన్నుల ఆదాయాలు అంచనాలు ఇప్పటికే కొంత సమయంలో తప్పనిసరి ఖర్చులో కొంత సమయంలో తప్పనిసరి ఖర్చు కొంత సమయంలో తప్పనిసరి ఖర్చు కొంత సమయంలో తప్పనిసరి ఖర్చు

"శ్రీమతి గాంధీ రష్యా ఏజెంటు"

ఎం. ఆర్. మసానీ ఆరోపణ

రాజకోట, సెప్టెంబరు 5 : చెకోస్లోవేకియా పరిణామాలపై అవలంబించిన వైఖరి ద్వారా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సోవియెట్ యూనియన్ ఏజెంటు అని ఋజువు అయిందని అందుచేత ఆవిడ భారత్ వంటి స్వతంత్రదేశ ప్రధానిగా ఉండ తగదని స్వతంత్రపార్టీకి చెందిన పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

హంగరీ విషయమై తమ తండ్రి అనుసరించిన విధానాన్నే చెకోస్లవేకియా విషయమై శ్రీమతి గాంధి అనుసరించి భారతదేశపు గౌరవాన్ని తగ్గించారని విశ్లేషకులు గోష్ఠి ప్రసంగిస్తూ శ్రీ మసానీ పేర్కొన్నారు.

చెకోస్లవేకియాలో రష్యా జరిపింది అన్యాయమైన దురాక్రమణ కాగా, హంగరీ విషయమై నెహ్రూ—మీనన్ వైఖరినే శ్రీమతి గాంధికూడా అనుసరించారని శ్రీమసానీ అన్నారు. (యు.ఎన్.ఐ.)

మైసూరు మహారాజా గోదావరి స్నానం

రాజమండ్రి, సెప్టెంబరు 5 : మైసూరు మహారాజ శ్రీ జయచామరాజేంద్ర వడయారు, జనని సమేతంగా మొన్న ఉదయం మద్రాసునుంచి మెయిలులో తమ ప్రత్యేక సెలూనులోవచ్చి, యిక్కడ గోదావరి పుష్కరిణి స్నానమాచరించి, వెంటనే మోటారువారుపై [illegible] భీమేశ్వర దర్శనముచేసి, తిరిగి సాయంత్రము మెయిలులో మద్రాసువైపు వెళ్లారు. (స్వ.వి)



భారత్‌లో ఆస్ట్రేలియా హైకమిషనర్ సర్ ఆర్థర్ టాంజ్ ఈనెల 3 న నాగార్జునసాగర్‌ను సందర్శించారు.

బెండపూడి హత్యకేసు :

భర్త ఇష్టం లేకుండా బుల్లెమ్మ ఆస్తి అమ్మకం

అప్పారావుతో గల పేచీలపై గ్రామ మున్సబు సాక్ష్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబర్ 5 : చనిపోయిన అప్పారావుకు తన భార్య బుల్లెమ్మ (6వ ముద్దాయి) వేరే కాకినాడలోఉండటం ఇష్టం లేదని, ఆయనకు తన ఆత్తమామలకు (1, 2 ముద్దాయిలు) మంగాయమ్మ, ముత్యాల రాజుకుకూడా నరిపడదని, ఈ రోజు ఇక్కడ సెషన్స్ కోర్టులోబెండపూడి హత్య కేసు 14వ రోజు విచారణలో బెండపూడి గ్రామ మున్సబు మద్దకూరి జోగారావు తన సాక్ష్యంలో చెప్పారు.

ఈ సాక్షి విచారణచీఫ్‌పరీక్ష మొన్నపాయంత్రం కొంత సాగింది. ఈ రోజు ఆ సాక్షి విచారణతోనే సరిపోయింది. బుల్లెమ్మ తాలూకు (6వ ముద్దాయి) ఎంక్లవర్లోని భూమిని అప్పారావుకు యిష్టంలేకుండానే1,30,000 రూపాయలకు అమ్మి వేశారని, ఆ డబ్బు తానే ఇస్తానని తనకే అమ్మమని అప్పారావు కోరినా భార్య, అత్త, మామ, ముగ్గురు నిరాకరించారని చెప్పాడు. ఈ ఆస్తి అమ్మిన డబ్బుతోనే కాకినాడలో ఒక మేడ కొన్నారు. కాకినాడలో బుల్లెమ్మ కాపరానికి అప్పారావు డబ్బు సరిపోలేదని, మంగాయమ్మ ఈ డబ్బు సరిపుతుందని ఈ సాక్షి విశదంచేశారు. అప్పారావుకు కనీసం 25 లక్షల రూపాయల ఆస్తి ఉందని, పంటలు బాగా పండితే సంవత్సరానికి మూడు వేల బస్తాల ధాన్యం, పంటలు బాగా పండకపోతే 15 వందల బస్తాల ధాన్యం వస్తుందని, మంగాయమ్మ, ముత్యారావు (1, 2 ముద్దాయిలు)కు కలిసి మొత్తం ఒక లక్ష 50 వేల రూపాయలకన్నా ఆస్తి ఉండదని చెప్పాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంటలు పండనందున మంగాయమ్మ, ముత్యారావు, ఒక లక్ష రూపాయలకుపైగా అప్పు చేశారని చెప్పాడు. అప్పారావు ప్రజల అభిమానం చూరగొన్న వ్యక్తి అని, 1967 జనరల్ ఎన్నికలలో అప్పారావు బుర్రిబాబుకు (ప్రస్తుతం తుని కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.) సహాయం చేయగా, మంగాయమ్మ కాకా జనార్దనరావుకు సహాయం చేసిందన్నారు. పైనకు వెంకట్రావుపాత్రికేయతండ్రి కొడుకు కలసి అప్పారావు చనిపోయిన రాత్రి గ్రామమంతా కరెంటు లేకుండా చేసి, అప్పారావు ఇంట్లో ప్రవేశించి, ఇనుపపెట్టెలోని లాఖం, బంగారం తీసుకుని, ఆ డబ్బులోనే ఈ కేసుకు అప్పారావు తరపున సాక్షులను నియోగిస్తున్నారని 1, 2, 6 ముద్దాయిల న్యాయవాది వాదించగా శుద్ధ అబద్ధమని సాక్షి చెప్పాడు. తన ఎం.ఎల్.ఏ. అప్పారావుకు ఉన్న వారికి రద్దుచేసినందున ఆయనకూడా ఈ కేసులో సాక్షులను మళ్లాయి చేయడంలో శ్రద్ధగా కృషి చేస్తున్నారన్న మాదకూడా ఈ సాక్షి అబద్ధం అన్నాడు.

రేపు సర్వాన్ని ఆధారాల వివారణ జరుగుతుంది.

—:o:—

గ్రామాలలో చౌకడిపోలు

(1వ పేజీ తరువాయి)

వస్తుంది.

పట్నంబస్సెటు సరిగా లేనందున తేనపోయినప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో ధరలు ఎక్కువగా వున్న పక్షంలో వినియోగదారులు ఆహార ధాన్యాలను రేషన్ దుకాణాలనుంచి పొందవచ్చును.

బహిరంగ మార్కెట్‌లోను, రేషన్ దుకాణాలలోను ఆహార ధాన్యాలు కొనుగోలు చేసుకునే పేద ప్రజలకు కలిగించినందున్నట్లైన తీసుకున్న చర్యలు పెరుగుతున్న ధరలు తగ్గడానికితోడ్పడగలవని తాను విశ్వసిస్తున్నానని శ్రీ వి. వి. రాజు సేర్కొన్నారు.

ఆహార ధాన్యాలు స్వేచ్ఛా కాకుండాను, పిండులను నియంత్రణ చేయడం ద్వారాను ప్రభుత్వం పాడుపు చర్యలు కూడా తీసుకుంటున్నదని ఆయన తెలిపారు.

లిండిగింజల కొరతవల్ల బాధపడుతున్న గ్రామీణ ప్రజలకోసం పట్నం ప్రాంతాల ప్రజలు సాధ్యమైనంతవరకు ఆహారధాన్యాలు పాడుపుగా వాడాలని, ఆటా చేయాలని, గోధుమపిండి కూడా విరివిగా వాడాలని మంత్రి కోరారు.

అభివృద్ధికంగా ధాన్యసేకరణ

ఈ యేడాది మొదటి నుంచి మార్కెట్‌లో ఆంధ్ర ప్రదేశ్‌లో ధాన్య సేకరణ రికార్డు స్థాయికి చేరినదని రాష్ట్రంలో తీసుకున్న చర్యలు సంతృప్తి కలిగిస్తున్నట్టు, 600 వేల టన్నుల సేకరించబడినదని శ్రీ వి. వి. రాజు ప్రకటించారు.

ఈ సొమ్తంలో 3.2 లక్షల టన్నులు కేంద్రానికి సరఫరా చేసినదని, మిగిలినవారు రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో నిల్వచేయబడినదని ఆయన చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితి ఉన్నప్పటికీ, కొన్ని దిక్కుల ఎగుమతి సాధ్యపడినదని కేంద్రానికి తెలిపినదని ఇంతకు పూర్వపు నాలుగు లక్షల టన్నుల సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించివున్నదని శ్రీ రాజు సేర్కొన్నారు.

నవ 10 మాసాలలోపు 650 వేల టన్నుల దిగుమతి సేకరించబడినదని, నిర్ణయించిన 1 లక్షల టన్నుల నుంచి మరి 75 వేల టన్నుల దిగుమతి సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు నేడు ప్రకటించారు.

సెప్టెంబరు ఎటువంటివాటికి ప్రభుత్వం వద్ద 1.37 లక్షల టన్నుల దిగుమతి నిల్వలు కలవని, మరి 75 వేల టన్నులు సేకరిస్తే మరి నాలుగు మాసాలవరకు రాష్ట్రంలో దిగుమతి అవసరాలు తీరగలవని ఆయన తెలిపారు.

రాష్ట్రం వెలుపలి దిగుమతి తగ్గి రవాణా నిరోధించడానికి చారిత్రక కృషి జరుగుతున్నదని, ఇందుకుగాను సివిల్‌సప్లయి శాఖలోని ఏడు బృందాలను కుదించి వేయడం జరిగినదని. దేశంలోపల్ల ఆహార్ధ్రత్తగా రవాణా చేయాలని ఎవరికైనా ఉత్తర్వులు జారీచేయామని కూడా రెవిన్యూ మంత్రి వివరించారు.

యూనివర్శిటీ పరీక్షలు

విజయవాడలో లయోలా కళాశాలలో ఏర్పాటు

విజయవాడ, సెప్టెంబర్ 5—అక్టోబర్‌లో కృష్ణా పుష్కరాల దృష్ట్యా విశ్వవిద్యాలయం వారి పరీక్షలు ఇక్కడ ఒక్క ఆంధ్ర లయోలా కళాశాలలోనే జరుగుతాయి. సెప్టెంబర్ అక్టోబర్‌లలో జరిగే విశ్వవిద్యాలయ పరీక్షలకు ఇక్కడి కె. బి. కళాశాల, మేరీస్టెల్లా కళాశాల, ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. (ప్రభుత్వ) కళాశాలలను కేంద్రాలుగాఎంచుకున్న అభ్యర్థులు ఆంధ్రలయోలా కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ దగ్గరనుంచి తమ హాలు టిక్కెట్లు తీసుకోవలసి వుంటుంది. తాము రాయగల చదివిన కళాశాల ప్రిన్సిపాల్‌నుంచి అవసరమైన గుర్తింపు సర్టిఫికేట్ తీసుకుని పరీక్షకు మూడు రోజులు ముందుగా హాలు టిక్కెట్లు తీసుకోవలసి వుంటుంది. లేదా సబ్—మేజిస్ట్రేట్ హోదాకు తక్కువ కాని ప్రభుత్వాధికారినుంచి అయినా గుర్తింపు సర్టిఫికెట్ ఉండాలి.

హాల్టికెట్ కోసం చెల్లించవలసి వున్న ఒక రూపాయిని కూడా ఆంధ్ర లయోలా కళాశాల చీఫ్ సూపరింటెండెంట్‌కు హాలు టిక్కెట్ తీసుకునే సమయంలో చెల్లించవలసి ఉంటుంది.

—:o:—

హైదరాబాదులో గోడ కూలిన సంఘటన

కర్యాపుకు ఇదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : ఇటీవల నగరంలో ఒక గోడ కూలి ఒక వ్యక్తి మరణించడానికి సంబంధించిన సంఘటనపై దర్యాప్తు జరుపవలసిందిగా హైదరాబాద్ నగర పాలక సంఘం కమిషనర్ శ్రీ ఎస్. రాఘవ ఉత్తర్వు చేశారు.

నగరపాలక సంఘం సూపరింటెండింగ్ ఇంజనీరు ఈ దర్యాప్తు జరుపుతారు. కమిషనర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నిన్న ప్రమాద స్థలాన్ని తనిఖీ చేశారు.

కూలిన గోడ ఒక మేనాలయం చెందినది. దాని ప్రక్కన నిర్మాణానికి ఒక పార్టీకి అనుమతి ఇవ్వడానికి దారితీసిన కారణాన్నే దర్యాప్తు జరిపించాలని నగర పాలక సంఘం ప్రతినిధి రాయకుడు శ్రీ దేవేంద్రసింగోస్వామి కోరారు.

—:o:—

మైసూరీచర్లకు సహాయం

రిట్రెంచిమెంటు ఉత్తర్వు సవరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 5—1965 సం 1వ తేదీ తర్వాత నియమితులైన ప్రధమశ్రేణి అధ్యాపకులు ఉద్యోగాలనుంచి తొలగించవలసిందిగా చేసినపిత్తర్వుదారు రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. 1967 సం 1వ తేదీముందు స్థిరపడినవారు ఉద్యోగాలలో కొనసాగుతారో లేదా ప్రభుత్వానికి తగినట్లు ప్రభుత్వోద్యోగులకు నియమించడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వేంకటాచారి మాట్లాడుతూ, ప్రభుత్వోద్యోగులు తొలగించబడినట్లయితే, కారణంగా తదుపరి ప్రమోషన్లకోసం ఎదురుచూడవలసి వస్తుందని సంఘం ప్రభుత్వం ఈ విధ్య గైడ్లైన్సులను పునఃపరిశీలించాలని కోరినట్లు తెలిపారు.

ప్రభుత్వ యంత్రాంగంపై నివేదిత

పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : కేంద్రప్రభుత్వ యంత్రాంగం, కేంద్ర—రాష్ట్ర సంబంధాలపై పరిపాలనా సంస్కరణల సంఘం నివేదిక ఆలోచిస్తున్నదని, ఈ సంఘం అధ్యక్షులు శ్రీ కె. హనుమంతయ్య నేటిరాత్రి ఇక్కడ రేడియో ప్రసంగంలో చెప్పారు. నివేదికలోని రికమండేషన్లు, అన్నవి, ప్రామాణిక, క్రమ శిక్షణకు సంబంధించి సమీక్షించడం నివేదిక ప్రస్తుతం పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

తమ్మట్ల సంకల్పాలకు ఆయన వివరణ ఈ సంఘం సమర్పించింది, రాష్ట్ర సంఘాలు జిల్లాల వారీగా పరిపాలనా సంస్కరణలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు.

డైరోలో గాంధీజీ శతజయంతి

రాష్ట్రపతిని ఆహ్వానించాలని ఆరెస్ రివిజిక్ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5—మహాత్మా గాంధీ శతజయంతి ప్రధాన సంఘం రాష్ట్రపతి డా. జాకీర్‌హుసేన్‌ను తమ దేశంలో ఉత్సవాలు ప్రారంభించవలసిందిగా ఆహ్వానించ నిర్ణయించుకున్నారు.

డైరోలోని సుమారు ఒక నెలలో ఒక రోజు గాంధీజీ నేరుపెట్టాలని కూడా నిర్ణయించారు. పాటశాలల సిలబస్‌లో గాంధీ జీవితం కూడా పుంచాలని నిర్ణయించారు.

శ్రీ సి. ఎ. శాస్త్రి

కృష్ణా కలెక్టరుగా నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 5—రెవిన్యూ బోర్డు జాయింట్ సెక్రటరీగా ఉన్న శ్రీ సి. ఎ. శాస్త్రి కృష్ణా జిల్లా కలెక్టరుగా నియమితులయినట్లు తెలుస్తోంది.

నిజాం షూ బాట్

నిజామాబాద్ జిల్లా కలెక్టరుగా శ్రీ టి. ఎల్. జయసింహా నియమితులయినారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరుగా ఉన్న శ్రీ టి. ఎల్. కంకర్ పరిక్రమణ శాఖ అదనపు డైరెక్టరుగా వ్యవహరిస్తారు. శ్రీ ఎల్. సి. వైద్యనాథ అయ్యర్‌ను కృష్ణా జిల్లాలో పబ్లిక్షాను చేసి గ్రేట్‌గా నియమించారు.

"శ్రీమతి గాంధీ రష్యా ఏజెంటు"

ఎం. ఆర్. మసానీ ఆరోపణ

రాజకోట, సెప్టెంబరు 5 : చెకోస్లోవేకియా పరిణామాలపై అవలంబించిన వైఖరి ద్వారా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సోవియెట్ యూనియన్ ఏజెంటు అని ఋజువు అయిందని అందుచేత ఆవిడ భారత్ వంటి స్వతంత్రదేశ ప్రధానిగా ఉండ తగదని స్వతంత్రపార్టీకి చెందిన పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

హంగరీ విషయమై తమ తండ్రి అనుసరించిన విధానాన్నే చెకోస్లవేకియా విషయమై శ్రీమతి గాంధి అనుసరించి భారతదేశపు గౌరవాన్ని తగ్గించారని విశ్లేషకులు గోష్ఠి ప్రసంగిస్తూ శ్రీ మసానీ పేర్కొన్నారు.

చెకోస్లవేకియాలో రష్యా జరిపింది అన్యాయమైన దురాక్రమణ కాగా, హంగరీ విషయమై నెహ్రూ—మీనన్ వైఖరినే శ్రీమతి గాంధికూడా అనుసరించారని శ్రీమసానీ అన్నారు. (యు.ఎన్.ఐ.)

మైసూరు మహారాజా గోదావరి స్నానం

రాజమండ్రి, సెప్టెంబరు 5 : మైసూరు మహారాజ శ్రీ జయచామరాజేంద్ర వడయారు, జనని సమేతంగా మొన్న ఉదయం మద్రాసునుంచి మెయిలులో తమ ప్రత్యేక సెలూనులోవచ్చి, యిక్కడ గోదావరి పుష్కరిణి స్నానమాచరించి, వెంటనే మోటారువారుపై [illegible] భీమేశ్వర దర్శనముచేసి, తిరిగి సాయంత్రము మెయిలులో మద్రాసువైపు వెళ్లారు. (స్వ.వి)

విజయవాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు RC-FI-25437/67

కృష్ణా పుష్కరం సందర్భముగా కన్సర్వెన్సీ పనులకు అవసరమైన సున్నము, ఇసుక సరిక రములు ఈ క్రింది విధముగా సరఫరా చేయబడును నిర్ణీత ఫారములలో సీలుచేసిన టెండర్లు సెక్రటరి, కృష్ణా పుష్కరం కమిటి (స్పెషల్ ఆఫీసర్, విజయవాడ మునిసిపాలిటి) వారికి 13—9—1968 మ. 3 గంటలలోగా చేరుటకు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు కృష్ణా పుష్కరం కమిటి సెక్రటరి వారిచే గాని లేక వారి అధికారము పొందిన మరియొక వ్యక్తిచే గాని మ. 3—30 గంటలకు తెరవబడును. ప్రతి టెండరుకు ఎదురుగా తెలిపిన జరీమాన పుష్కరం గడువస్తాకు 12—9—68 తేది మ. 3 గంటలలోగా చెల్లించి టెండరు ఫారములను పొందవచ్చును. ఇతర వివరములు అన్ని పనిరోజులలోను, ఆఫీసు వేళలలో మున్సిపల్ హెల్తు ఆఫీసరు కార్యాలయమున తెలుసుకొనవచ్చును.

క్ర. సం.	సరిఫరా వివరము	టెండరు డిపాజిటు	టెండరు ఫారంఖరీదు	అంచనా మొత్తం
		రు.	రు.	రు.
1.	కన్సర్వెన్సీ పనులకు ఇసుక సరికరములు, సామగ్రి సరఫరా చేసి డెలివరి ఇచ్చుట.	750	5	15,000
2.	సున్నము సరఫరా చేసి డెలివరి ఇచ్చుట.	825	5	16,500

(సం.) కె. మాధవరావు,
సెక్రటరి, కృష్ణా పుష్కరం కమిటి,
(స్పెషల్ ఆఫీసర్, విజయవాడమున్సిపాలిటి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిల్)
శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు 1/68-69

ఈ దిగువ పేర్కొనిన పనికిగాను సీలుచేసిన టెండర్లు K—2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిల్) సూపరింటెండింగ్ ఇంజనీరు వారి, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 4—10—1968 తేది సాయంత్రము 4-00 గంటలవరకు తీసుకొనబడును.

పని నెంబరు	పని పేరు	ధరావత్తు	టెండరు ఫారము ఖరీదు	కాంట్రాక్టు కాల పరిమితి
(1)	జడిచర్ల—ఆమరాబాదు రహదారి మై 52/6వద్ద కాజ్‌వే మరియు చంద్రసాగర్ మధ్య చంద్రవాగు నుండి యిసుక తీసుకొని వచ్చి శ్రీశైలం డాముచుట్టు పుష్కరిణికి ఎడమపార్శ్వమున యిసుక కూల్చి దగ్గర నుంచుటయు.	రు. 4610	రు. 10—30	2 మాసములు

టెండరు ఫారములకు దరఖాస్తులు సూపరింటెండింగ్ యింజనీరు (సివిల్) వారి సర్వసంతకి అసిస్టెంటు వారికి (శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా) వంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు నగదుగాగాని, శ్రీశైలము ప్రాజెక్టు పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీద డ్రాఫ్టుగాగాని శ్రీశైలము ప్రాజెక్టు, చీఫ్ ఇంజనీర్ ఆఫీసు, శ్రీశైలము ప్రాజెక్టు, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, వారి పేర నెత్తించి పనిదినాల్లో డ్రాఫ్టు (రసీదు) లను దరఖాస్తులో వంపుకొనవలయును.

టెండరు ఫారములకు దరఖాస్తులు 16—9—68 తేదీలోగా వంపుకొనవలయును.

టెండరు పత్రములు ఆఫీసు పనివేళలు రాత్రులో 18—9—68 తేది తర్వాత ఆఫీసునందు దొరకును. పోస్టుద్వారా పంపబడవు.

టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిమ్మట ఎట్టి పరిస్థితిలోను వాపసు చెయబడదు.

షరా :— శ్రీశైలము ప్రాజెక్టు చీఫ్ యింజనీరు వారి పద్ద రూ. 50,000/—లు నిలకడ డిపాజిట్ [illegible] కంట్రాక్టర్లు, పై ధరావతు మొత్తము 2/5 వంతు చెల్లించినట్లు అయితే సరిపడును.

(సం) జె. రాజారావు,
సూపరింటెండింగు యింజనీరు,
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిల్).

(శ్రీశైలము ప్రాజెక్టు కాలని
తేది: 29—8—68)



ఏజెంట్లు: ది క్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
జకరియా బిల్డింగ్, బొంబాయి 2.

అప్పారావుకు గల పేచీలపై గ్రామ మున్సబు సాక్ష్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబర్ 5 : చనిపోయిన అప్పారావుకు తన భార్య బుల్లెమ్మ (6వ ముద్దాయి) వేరే కాకినాడలోఉండటం ఇష్టం లేదని, ఆయనకు తన ఆత్తమామలకు (1, 2 ముద్దాయిలు) మంగాయమ్మ, ముత్యాల రాజుకుకూడా సరిపడదని, ఈ రోజు ఇక్కడ సెషన్స్ కోర్టులోబెండపూడి హత్య కేసు 14వ రోజు విచారణలో బెండపూడి గ్రామ మున్సబు మద్దకూరి జోగారావు తన సాక్ష్యంలో చెప్పారు.

ఈ సాక్షి విచారణచీఫ్‌పరీక్ష మొన్నపాయంత్రం కొంత సాగింది. ఈ రోజు ఆ సాక్షి విచారణతోనే సరిపోయింది. బుల్లెమ్మ తాలూకు (6వ ముద్దాయి) ఎంక్లవర్లోని భూమిని అప్పారావుకు యిష్టంలేకుండానే1,30,000 రూపాయలకు అమ్మి వేశారని, ఆ డబ్బు తానే ఇస్తానని తనకే అమ్మమని అప్పారావు కోరినా భార్య, అత్త, మామ, ముగ్గురు నిరాకరించారని చెప్పాడు. ఈ ఆస్తి అమ్మిన డబ్బుతోనే కాకినాడలో ఒక మేడ కొన్నారు. కాకినాడలో బుల్లెమ్మ కాపరానికి అప్పారావు డబ్బు సరిపోలేదని, మంగాయమ్మ ఈ డబ్బు సరిపుతుందని ఈ సాక్షి విశదంచేశారు. అప్పారావుకు కనీసం 25 లక్షల రూపాయల ఆస్తి ఉందని, పంటలు బాగా పండితే సంవత్సరానికి మూడు వేల బస్తాల ధాన్యం, పంటలు బాగా పండకపోతే 15 వందల బస్తాల ధాన్యం వస్తుందని, మంగాయమ్మ, ముత్యారావు (1, 2 ముద్దాయిలు)కు కలిసి మొత్తం ఒక లక్ష 50 వేల రూపాయలకన్నా ఆస్తి ఉండదని చెప్పాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంటలు పండనందున మంగాయమ్మ, ముత్యారావు, ఒక లక్ష రూపాయలకుపైగా అప్పు చేశారని చెప్పాడు. అప్పారావు ప్రజల అభిమానం చూరగొన్న వ్యక్తి అని, 1967 జనరల్ ఎన్నికలలో అప్పారావు బుర్రిబాబుకు (ప్రస్తుతం తుని కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.) సహాయం చేయగా, మంగాయమ్మ కాకా జనార్దనరావుకు సహాయం చేసిందన్నారు. పైనకు వెంకట్రావుపాత్రికేయతండ్రి కొడుకు కలసి అప్పారావు చనిపోయిన రాత్రి గ్రామమంతా కరెంటు లేకుండా చేసి, అప్పారావు ఇంట్లో ప్రవేశించి, ఇనుపపెట్టెలోని లాఖం, బంగారం తీసుకుని, ఆ డబ్బులోనే ఈ కేసుకు అప్పారావు తరపున సాక్షులను నియోగిస్తున్నారని 1, 2, 6 ముద్దాయిల న్యాయవాది వాదించగా శుద్ధ అబద్ధమని సాక్షి చెప్పాడు. తన ఎం.ఎల్.ఏ. అప్పారావుకు ఉన్న వారికి రద్దుచేసినందున ఆయనకూడా ఈ కేసులో సాక్షులను మళ్లాయి చేయడంలో శ్రద్ధగా కృషి చేస్తున్నారన్న మాదకూడా ఈ సాక్షి అబద్ధం అన్నాడు.

రేపు సర్వాన్ని ఆధారాల వివారణ జరుగుతుంది.

వాయిదాల చెల్లింపుపద్ధతిన డ్రాప్ సైజు రు. 320 నగదు (ప్రత్యేక ప్రత్యేక) 'పెటి క్రిస్' 3 బ్యాండ్ ఆల్ వర్ల్డ్ సర్టిఫికేట్ (పూర్తిగా 5 రు. 10/- వంతున) వెంటనే వాయిదాలపై చెల్లించి పొందండి. వెంటనే వ్రాయండి.
ATLASCO. (APM-22)
P. O. Box 1329, Delhi-6.

తరచు మూత్రం విసర్జిస్తున్నారా

తరచుగా మూత్ర విసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది రోజురోజుకు వ్యాధిగ్రస్తునిపై తన ప్రభావం చూపి మృత్యుముఖానికి దారితీస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడువారు అధికదాహము, ఆకలి, శరీరమంతా పోట్లు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినమునకు బలహీనులగుట, దురదలు, చర్మ వ్యాధులు, కాలేదు మాంద్యము, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా లేని మూత్రకోశము కలిగి వుందురు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసినయెడల కీళ్ళవాతము, చూపుమాంద్యము, నిద్రలేకుండుట, అతిసారము, రాజకురుపులు, శారీరక మానసిక బలహీనత, ఆయాట , నిస్త్రాణ నరముల బలహీనత సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాయుగోరదమైనది. మేము "ఉచిత వైద్య సలహా యిచ్చి, ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి ఇన్‌జక్షనులు,ఉపవాసములు లేక కటిన ఆహార నియమములు లేకుండా విముక్తి పొందుటకు సహాయపడెదము.

BARRYS REMEDIES
LABORATORIES (P.A)
10, Wellesley Square,
Calcutta-16.

Two Popular Models Of
The Original
STANDARD
transistors
Now at
REDUCED PRICES



SR-F272
7 TRANSISTOR 2 BANDS
Rs. ~~195/-~~ NOW Rs. 165/-



SR-F663
6 TRANSISTOR M, W
Rs. ~~125/-~~ NOW Rs. 110/-

NO EXCISE — TAXES EXTRA



దేనా బ్యాంక్
రికరింగ్ డిపాజిట్ స్కీమ్
చక్రవడ్డీ 5¼% నుండి 7% వరకు
మీరు నెలవారీ చేసిన మొత్తములు త్వరగా వృద్ధిచెందుటకు కారణము, వాటిమీద 5¼%నుండి 7% వరకు చక్రవడ్డీ లభిస్తుంది. మీరు చేయవలసినదంతా, ప్రతినెలా రు. 5 దాటి చెల్లింపు, మూడింతలు చొప్పున (అంటే, రు. 10, రు. 15, రు. 20, రు. 25 చొప్పున) రు. 500 గరిష్ట పరిమితి వరకు, 1నుండి 10 సంవత్సరముల కాలమునకు డిపాజిట్ చేయడమే. మీరు నిర్ణయించుకొన్న కాలము తరువాత మీకు పెద్ద మొత్తము చేతికి అందుతుంది.
13 స్టేట్లలో 185 పైగా బ్రాంచీలతో జాతికి సేవ చేస్తున్నది
మొత్తము అమలులో ఉన్న నిధులు రు. 110 కోట్లకు మించినది
దేనా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్ ఆఫీసు: దేనాభవన్ నారీమన్ పాయింట్, 17, పార్లమెంటు స్ట్రీట్, న్యూఢిల్లీ-1.
పబ్లిక్ సంప్రదించవలసిన చిరునామా: వి. గాంధి, మేనేజింగ్ డైరెక్టర్
DB/TEL/50
హైదరాబాద్ & సికింద్రాబాద్‌లలో బ్రాంచీలు :—
బ్యాంకింగ్ వీధి, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ పంజాగుట్ట: హైదరాబాద్, 116, మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

గంటల పంచాంగం

శ్రీ శోభకనామ సం. భాద్రపద శు. పూర్ణిమ : 1968 సం. సెప్టెంబరు 6, శుక్రవారం శుక్ర: పూర్ణిమ : రా. 3.37, శతభిషం: రా. 1.56, వర్జ్యం : ప. 9.15 మొదలు 10.50 వరకు.

1968 సం. సెప్టెంబరు 7 శనివారం శ: పాడ్యమి : రా. 3.19, పూ.భా : రా 2.18, వర్జ్యం: ప. 8.26 మొదలు 10.4 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవర యప్రియము తన మనవునకగుదా
నొరులకు మది పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల తెల్లన్.
(మహాభారతము.)

శ్రీ శోభకనామ సం. భాద్రపద శు. పూర్ణిమ శుక్రవారం

మంత్రిమండలి ఉపసంఘం

—:o:—

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి విషయమై అత్యవసర స్థాయిలో పనులు మొదలైనవి జరిపించేందుకుగాను మంత్రి మండలి ఉపసంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. ఈ ఉపసంఘంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రెవిన్యూ పౌరసరఫరాల మంత్రి శ్రీ వి.బి. రాజు వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సభ్యులు. నిజం. చెప్పాలంటే ఇటువంటి సంఘమో, లేక ఈ దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి విషయం చూస్తూ ఉండేందుకు ఒక ప్రత్యేకశాఖో ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడో ఏర్పడిఉండి వుండవలసింది. కనీసం మూడు సంవత్సరాల క్రిందట అనావృష్టి ఏర్పడి తీవ్రంగా తన విలపనాన్ని చూపించడం మొదలుపెట్టిన సందర్భంలోనైనా ఇటువంటి పని జరిగి ఉండవలసింది.

ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. రాష్ట్రం సంపన్నంగా కనిపిస్తూ ఉన్న రాష్ట్రమే అయి అది సమస్తంమీద కనిపిస్తూ ఉన్న విషయం మాత్రమే అని ఆంధ్రప్రదేశ్ సంగతి తెలిసిన అందరికీ తెలుసు. ఎందుచేతనంటే ఈ రాష్ట్రంలో దాదాపు సగానికి పైగా అనావృష్టికి దుర్భిక్షానికి, గురిఅవుతున్న ప్రాంతాలే. ఈ ప్రాంతాలలో కొన్నింటిలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి, కొన్నింటిలో ప్రతి నాలుగు, ఐదు సంవత్సరాలకు ఒకసారి, అనావృష్టి, దాని కార్యం అయిన దుర్భిక్షం ఏర్పడ్డం అనాదిగా వస్తూ ఉన్నది.

ఇటీవల ఈ అనావృష్టి లక్షణంలో కొంత మార్పు వచ్చింది. పూర్వంలాగా మూడు సంవత్సరాలకు ఒకసారిగా గాక, ఇప్పుడు - తక్కిన రాష్ట్రాలలో సంగతి ఎట్లా ఉన్నదో తెలియదు గాని - ఇప్పటికే మూడు సంవత్సరాలుగా కొనసాగుతూ ఉంది. అంటే ఈ అనావృష్టి నైజము, లక్షణము ఇప్పుడు మారి కనిపిస్తున్నాయి ఇందుకు కారణంఏమోశాస్త్రజ్ఞులు ఆలోచించవలసి ఉంది.

ఈ పరిస్థితి ఇట్లా మారి నందువల్ల, పూర్వం దుర్భిక్ష నివారణకుగాను చేసిన పనులు గూడా ఇప్పట కలసిరావడం లేదు పైగా ఇప్పట పనులు ఒక పద్ధతిని, ప్రణాళికను అనుసరించి జరగడంలేదు ఎప్పుడో అనావృష్టివస్తే అప్పుడు ఏవో ఉపశమనపు పనులు చెయ్యడం, తర్వాత చేతులు కడిగివేసుకొనడంగా జరుగుతూ వస్తున్నాయి అటువంటి పనుల మూలంగా నిజంగా సాధించవలసిన అభివృద్ధి సాధించబడికపోగా, ఆ పనుల నిమిత్తం పెట్టిన ఖర్చులు మొదలైనవిగూడా ప్రయోజనకరంగా పరిణమించని స్థితి ఒకటి ఏర్పడి పోయింది.

అందువల్లనే ఈఅనావృష్టి, దుర్భిక్ష స్థితులను గురించి మన రాష్ట్రంలో నిరంతరం పనులు జరగవలసిన స్థితి ఉన్నది ఆపనులు జరగాలంటే, ఈ అనావృష్టి ప్రాంతాల తత్వాన్ని, పద్ధతిని నైసర్గాన్ని గురించి ఆనుపానులు ప్రోగుచేసుకోవాలి. స్థానికి సహజ సంపత్తిని విని యోగంలోనికి తీసుకురావాలి. ఇది అంతా తాత్కాలికమైన పనులతో జరిగే పనికాదు.

అందువల్లనే ఇప్పుడు రాష్ట్ర మంత్రి మండలి ఈ ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యడం సవ్యమైన పద్ధతిగా కనిపిస్తున్నది. దుర్భిక్ష ప్రాంతాల విషయంలో జరగవలసిన పనులనుసాకల్యంగా ఆలోచించి, వానిని తాత్కాలిక ప్రాతిపదికను, దీర్ఘకాలిక ప్రాతిపదికను గూడా చేపట్టి అమలు పరచవలసి ఉంటుంది. ఈ కార్యక్రమాల అమలుకు ఏ విధమైన ప్రతిబంధకము ఉండకూడదు. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని 'అత్యవసరస్థాయి'లో నడిపించడం అంటే ఇదే అర్థం అని అనుకోవాలి

ఇందుకు ధనం అవసరం. ధనం అన్నా ప్రజలను కార్యోన్ముఖులను ఉత్సాహశక్తి ప్రదీప్తులను చెయ్యడం అవసరం. కష్ట సమయంలో జనంలో ఉత్సాహశక్తి పట్టిపోకుండా, నిస్సృహ ఏర్పడకుండా చెయ్యడంలోనే నాయకత్వం యొక్క విశిష్టత అంతా ప్రదర్శితం అవుతుంది. ఇక డబ్బు విషయం అంటే, ఇప్పట తగు కార్యక్రమాలతో వస్తే, తగిన సహాయం చెయ్యడానికి కేంద్రం సిద్ధపడకి తప్పదు ఇటీవల పార్లమెంటులో శ్రీ పిండే చేసిన ప్రకటనలో ఈ అర్థం వ్యక్తం అవుతూ వచ్చింది. ఇప్పుడీ ఏర్పడిన మంత్రి మండలి ఉపసంఘం ఆంధ్రప్రదేశ్ లో దుర్భిక్ష నివారణకు సంబంధించిన శుభయ పద్ధతుల కార్యక్రమాలను తయారు చేయించి, వానిని అమలు జరిపేందుకు అనువైన పరిస్థితిని, పద్ధతిని గూడా సిద్ధం చేసుకోవలసి ఉంది.

—:o:—

కర్నాల్ ఎన్నిక ఓట్లు లెక్కింపు

కోర్టులోనే జరుపమని సుప్రీంకోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: గత సార్వత్రిక ఎన్నికలలో కర్నాల్ (2) నియోజకవర్గంలో రోకసభకు జరిగిన పోటీలో 49 బ్యాలట్ పత్రాలు జననంయను వేయబడినవి. కాంగ్రెసుకు అనుగుణంగా లెక్కించబడ్డాయి అని కనుగొన్న తర్వాత సుప్రీంకోర్టు నిన్న ఆ నియోజకవర్గంలో పోలైన 5 కట్టల వోట్లు, తిరిగి లెక్కించమని ఆదేశించింది.

సుప్రీంకోర్టుకుయా నియోజకవర్గంలో గెలిచిన కాంగ్రెసు అభ్యర్థి మాధవరం పై స్వామిరామేశ్వరానంద్ అపీలు చేశారు. వోట్లు లెక్కింపు సుప్రీంకోర్టులోనే జరుగుతుంది. మొన్న యిదే నియోజకవర్గంలోని కొన్ని కట్టలను లెక్కించుటకోరారు. ఈ లెక్కలో 50 వోట్లు గల ఒక కట్టలో 49 జననంయను వోట్లు కాంగ్రెసుకు లెక్కపెడినట్లు తెలిసింది. శ్రీ మాధవరం తరపు వ్యాజ్యవాది మాత్రం తిరిగి లెక్కింపు అక్కరలేదని వాదించారు.

ప్రాథమిక విద్యపట్ల ఇతోధిక శ్రద్ధ

పురపాలక సంఘాలకు రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ విజ్ఞప్తి

ఉదకమండలం, సెప్టెంబరు 5: ప్రాథమిక విద్యపట్ల ఇతోధికమైన శ్రద్ధ చూపవలసిందిగా రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్న దేశంలోని పురపాలక సంఘాలకు విజ్ఞప్తి చేశారు

ఉదకమండలం పురపాలక సంఘంవారు తనకు జరిపిన పౌరసన్మానానికి డాక్టర్ హుస్సేన్ బదులు చెబుతూ ప్రాథమిక పాటశాలలను నిర్వహించడంలో పురపాలక సంఘాలకు గురుతరమైన బాధ్యత ఉన్నదన్నారు. పురపాలక సంఘాలు కనీసం పది ప్రాథమిక పాటశాలలయినా నిర్వహించాలని ఆయన సూచించారు.

ఇంగ్లాండ్, జర్మనీలలో ఉన్న కౌంటీ (పురపాలక) మండలుల పాటశాలల్లో మాదిరిగా ఈ పాటశాలల్లో తరగతులను నిర్వహించాలని కూడా ఆయన చెప్పారు. దేశంలో యిటీవల విద్యా రంగంలో ఎక్కువ ప్రయోగాలను పురపాలక సంఘాలు, నగరపాలక సంఘాలు జరిపాయన్నారు.

ఉపాధ్యాయవృత్తి ప్రాముఖ్యాన్ని రాష్ట్రపతి వొక్కి చెబుతూ, ఉపాధ్యాయుల కృషి కంటే విన్న అయినది యింకోటిలేదన్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్‌తో కలిసి శుక్రవారం వచ్చి నప్పుడు నీలగిరి కొండలలోని గిరిజనులయిన తోడాలు తమ సంప్రదాయ సిద్ధమైన నృత్య గానాలతో వారికి స్వాగతమిచ్చారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. ఎన్. కెంచయ్య రాష్ట్రపతికి పౌరసన్మాన పత్రాన్ని సమర్పించారు.

నీటి సప్లయి, మురుగు పారుదల విధానాలను మెరుగు పరచడంలో ఉదక మండలం పురపాలక సంఘానికి తోడ్పడవలసిందిగా రాష్ట్రపతి తన నిస్సహాయతను వ్యక్తంచేశారు.

తగు సమాధానం వచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆడిగి చూడండిలని ఆయన సలహా యిచ్చారు.

విదేశీయులను గౌరవించేటట్లు పాటశాల విద్యార్థులను శిక్షితులను చేయాలని ఆయన చెప్పారు.

—:o:—

బీహార్ ఫుట్ పంపులపై దర్యాప్తు

ప్రత్యేక జడ్జి నియామకం: కేంద్రానికి గవర్నర్ సూచన

పాట్నా, సెప్టెంబరు 5: బీహార్ సంఘటనకు చెందిన 14 మంది రాష్ట్ర మాజీ మంత్రులపై అవినీతి ఆరోపణల గురించి దర్యాప్తు చేయడానికి ప్రత్యేకంగా న్యాయమూర్తిని నియమించవలసిందని రాష్ట్రగవర్నర్ శ్రీ నిత్యానందకనుంగో దేశీయ వ్యవహారాల శాఖకు సూచించారని రాష్ట్ర శాసన మండలి సభ్యులు డాక్టర్ జగన్నాథమిశ్రా ఇటీవల యిక్కడ పత్రికావిలేఖరులతో చెప్పారు.

ఆరుగురు కాంగ్రెస్ మాజీ మంత్రులపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ టి. ఎల్. వెంకటరామన్ అయ్యర్ నాయకత్వాన గల సంఘం ఈచరకే దర్యాప్తు ప్రారంభించింది.

కాంగ్రెస్ మంత్రులపై దర్యాప్తు జరిపించాలని మొదట జక్యసంఘటన ప్రభుత్వం ఉత్తర్వుచేయగా, ప్రసంట్ మంత్రులపై దర్యాప్తుకు శాసనసభలో మంత్రివర్గం ఉత్తర్వు చేసింది. (యు. ఎన్. ఐ.)

—:o:—

చీరాల నూలుమిల్లు తిరిగి ప్రారంభం

అధ్యక్షుని ప్రకటన

చీరాల, సెప్టెంబరు 5: నూలు మార్కెట్టులో ఏర్పడిన విపరీత హెచ్చుతగ్గులతోపాటు పూహించని అనేక ఇబ్బందుల కారణంగా గత మూడు నెలలుగా చీరాల సహకార నూలు మిల్లును మూసివేయటం జరిగింది. అప్పటి నుండి చేనేత నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సహకార నూలుమిల్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గూర్చి చర్చలు జరిపిన ఫలితంగాను నూలు మార్కెట్టులో తిరిగి ఏర్పడిన గిరాకీ ఫలితంగాను నూలు మిల్లు పని తిరిగి ప్రారంభించబడినదని మిల్లు అధ్యక్షులు శ్రీ తాళ్లకోటి వీరయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నారు.

ఈ విషయంలో సానుభూతితో సహకరించి సహాయపడిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తదుపరియన నూలు విడుదలలో నిరంతరం మార్గదర్శనం చేసిన కేంద్ర ప్రభుత్వ సహకార సంఘాలు తదితర వాయందారులు పూర్తిగా సహకరించి మిల్లు లభ్యమయ్యేటి లోపుడ వలసిందనిగూడా శ్రీ కోటి వీరయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

—:o:—

సహాస మహాభిషేకంతో వర్షాలు

(ప్రత్యేక విలేఖరి)

విశాఖపట్టణం, సెప్టెంబరు— కోట పరిధిలోని పాత్రుని పాలెం జాల్మాణుల చేత శ్రీ రామాసిగి సూర్యనారాయణరాజు అనే వారు సహస్రఘటాభిషేకము చేయించారు సహస్రఘటాభిషేకము సంపూర్తి అయ్యే సరికి వానలు ఉధృతంగా తాలాడాలో మరిశాయి.

ఖమ్మం జిల్లా స్కూళ్ళలో టీచర్ల కొరత

భద్రాచలం, సెప్టెంబర్ 5: ఖమ్మం జిల్లాలోని అన్ని పాటశాలల్లోను ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా వున్నది. లెక్కలు, సైన్సు, ఇంగ్లీషు మున్నగు విషయాలకు కూడా ఉపాధ్యాయుల లేదనిఖాళీలను అలాగేవుంచి గత మే నెలకు ప్రభుత్వంలనుమతి ఇవ్వకపోడమేకారణమని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం కొండలరావు ప్రకటించారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేయనందున జిల్లా పరిషత్ చాలా యిబ్బందులకు గురిఅవుతున్నదని కూడా ఆయన చెప్పారు.

అసలు సమస్యను వీడి రాజకీయ తగాదాలు

ఢిల్లీలో జరుగుతున్న జాతి వివక్ష గోష్ఠిలో పలుదేశాల ఫిర్యాదు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: దక్షిణాఫ్రికా, దక్షిణ రొడీషియాలు అనుసరిస్తున్న అతి ప్రమాద భరితమైన జాతి వివక్ష విధానం అనే ముఖ్య సమస్యను రాజకీయ తగాదాలు మరుగు పరుస్తున్నాయని ఇక్కడ జరుగుతున్న జాతి వివక్ష గోష్ఠిలో నిన్న పలు దేశాల వారు అన్నారు.

చర్చలో రాజకీయాలను చొప్పించడం కొనసాగిస్తే, గోష్ఠిని బహిష్కరించ గలమని బెల్జియం, ఫ్రాన్సు, టర్కీలు మొన్న బెదిరించి నప్పటికీ నిన్న చర్చలో పాల్గొన్న దేశాల వారు జాత్యహంకార ప్రభుత్వాలపై సమర్థవంతమైన ఆంక్షలను విధించడాన్ని రాజకీయ, వాణిజ్య ప్రయోజనాలలో కొందరు నిరోధిస్తున్నారని ఆరోపించడం జరిగింది.

సమితి ఆధ్వర్యాన జరుగుతున్న గోష్ఠిలో 30 దేశాలు పాల్గొంటున్నాయి.

నిన్న చర్చ తిరిగి ప్రారంభమైనప్పుడు సుయానా ఉపప్రధాని శ్రీ ఎస్. బి. సెంబర్ సూట్సాడుతూ రష్యా మొదలైన కొన్ని దేశాలు 'నిరసన' తెలపడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొన్ని దేశాలు దక్షిణ రొడీషియాకు, దక్షిణాఫ్రికాకు సహాయం చేశాయని చెప్తున్నాయని, ఆ దేశాల వారెవరో తమకు తెలుసునని, వారు ఈ గోష్ఠిలోనే ఉన్నారని ఆయన అన్నారు.

పొరుగు పొరుగును, అవమానాన్ని అవమానంగానూ, నేరాన్ని నేరంగాను పిలిచే హక్కు తమకు ఉన్నదని టాంజానియా ప్రతినిధి చెప్పారు.

బెల్జియం ప్రతినిధి మాట్లాడుతూ కొన్ని అరబ్ దేశాలలో యూదు సంతతికి చెందిన కొందరిపట్ల వివక్ష చూపుతున్నారని, ఇజ్రాయిల్‌లో అరబ్ కాందిశీకులు పట్ల, అగ్నేయాసియాలో చైనా సంతతికి చెందిన వారి పట్ల వివక్ష చూపుతున్నారని, కమ్యూనిస్టు చైనా టిబెట్టు పట్ల సింకియాంగ్‌లోని కొన్ని వర్గాల పట్ల వివక్ష ప్రదర్శిస్తోందని అన్నారు.

ఒక్కొ రకాలయిన జాతి వివక్షలను గోష్ఠి పరిగణలోని తీసుకోవాలని తాను చెప్పిన రకాలన్ని కూడా అంతర్జాతీయ, శాంతి భద్రతల దృష్ట్యా ఒకే కరమైన ప్రాముఖ్యాన్ని కలిగి ఉన్నాయని అన్నారు.

ప్రస్తుత గోష్ఠి మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి "ఆయా సందర్భాలలో జరిగిన సంఘటనలనే ప్రాముఖ్యాన్ని యిస్తున్నట్లు కన్పిస్తోందని ఇరాన్ ప్రతినిధి శ్రీ ఎం. గంజీ ఆరోపించారు.

జాతి వివక్ష అనేది క్రమానుగతంగా నిరంతరాయమైన విధానంగా ఉన్న దక్షిణాఫ్రికా, దక్షిణ రొడీషియాలలో మానవ హక్కుల ఉల్లంఘన చర్యల విషయంలో ఈ గోష్ఠి గనుక పట్టుదలతో వ్యవహరించక పోయినట్లయితే యింటలో పాల్గొనడానికి తాను సంకోచించ గలనన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి శ్రీ జె. సి. టేలర్ ప్రసంగిస్తూ జాతి వివక్షణ అనేది చర్చలకు సంబంధించిన న్యాయమైన అంశం అని అన్నారు. దక్షిణాఫ్రికాలోని విధానాలను తమ ప్రభుత్వం గర్హిస్తోందన్నారు.

భద్రతా మండలి తీర్మానాల అమలుకు తమ ప్రభుత్వం తీసుకొన్న చర్యలను అమెరికా ప్రతినిధి వివరించారు.

జాత్యహంకార ప్రభుత్వాలపై సమితి విధించిన పలు రకాలయిన ఆంక్షలను పాటించడానికి సిద్ధంగా లేని దేశాలవారు, ఆ ప్రభుత్వాలను ఏకాకులుగా చేయడానికి రాజకీయమైన నైతికమైన సంకల్పాన్ని ప్రదర్శించాలని భారత ప్రతినిధి కోరారు.

హాకీ

ఉగాండాపై తిరిగి భారత్ గెలుపు

సింపేలా, సెప్టెంబరు 5: భారత్, ఉగాండా మధ్య గతరాత్రి ఇక్కడ జరిగిన హాకీ పోటీలో భారత్ జట్టు 1—0 స్కోరుతో గెలుపొందింది.

ఉగాండాలో పర్యటిస్తున్న భారతీయజట్టు ఆడే ఆటలలో ఇది మూడవది. తక్కువ తేడాతో గెలుపొందిన మొదటి ఆట యిది.

ఆట ద్వితీయార్థంలో తర్బేన్ భారత జట్టుకు గోలుసాధించాడు. ఉగాండా గోలు కీపరు లోండ్ కొర్లాకో, ప్రతిపాల్‌సింగ్‌రెండు సార్లు 'పెనాల్టి కిక్'లు చేయగా అవి గోలు కాకుండా చేశాడు. ఆ విధంగానే భారత గోలు కీపరు క్రిష్టో కూడా ఒక గోలు కాకుండా చేశాడు.

మెక్సికో హాకీలు- నేపాల్

పటియాలా, సెప్టెంబరు 5: మెక్సికో బ్రిటిష్ హాకీ టీంలకు నేపాల్ ఒక్కజట్టునుకూడా పంపించ దోడని నేపాల్ జాతీయ క్రీడా మండలి కార్యదర్శి కుమార్ ఖడ్గే విక్రమ్ ఇక్కడ చెప్పారు. క్రీడారంగంలో తమదేశం చాలా వెనుకబడి ఉన్నదని, నేపాల్ క్రీడాకారులు అంతర్జాతీయ హాకీలో పాల్గొనేందుకు మూడేండ్ల ప్రణాళికను అమలు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

మద్రాసులో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

జైపూర్, సెప్టెంబరు 5: అక్టోబర్ 25 నుంచి మద్రాసులోఅంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని భారత్ బ్యాడ్మింటన్ సంఘం సంయుక్త కార్యదర్శి జి. కె. శర్మ చెప్పారు. మలేసియా, డెన్మార్క్, జపాన్, తూర్పు జర్మనీ, స్వీడన్, సింగపూర్, ఇండోనేసియాలు ఈ పోటీలో పాల్గొంటాయి.

ఇదిలా ఉండగా పంజాబ్ బ్యాడ్మింటన్ సంఘం అధ్వర్యాన ఉత్తర మండలం బ్యాడ్మింటన్ పోటీలు నవంబరు 24 నుంచి 29 వరకు లూడియానాలో జరుగుతాయి.

గుంటూరులో బాలుర క్రికెట్ జట్టు నిర్ణయం

ఆంధ్ర తరపున మద్రాసులో ఘులాం అహ్మద్ ట్రోఫీ క్రికెట్‌లో ఆడే బాలురజట్టును ఎన్నిక చేయడానికి సెప్టెంబరు 9 నుంచి 10 వరకు గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో సెలక్షన్ ట్రయల్స్ జరుగుతాయి. మద్రాసులో పోటీలు సెప్టెంబరు 15నుంచి 17 వరకు జరుగుతాయి. ఆంధ్ర జట్టు మద్రాసులో ఆడవలసి ఉంది. సెలక్షన్‌లో పాల్గొనే బాలురు తమ పాటశాల ప్రధానోపాధ్యాయుల నుంచి వయస్సుకు సంబంధించిన సర్టిఫికేట్‌లను తేవాలని ఆంధ్ర క్రికెట్ సంఘం గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు ప్రకటించారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వాయిదా

అక్టోబర్ 14, 15 తేదీలలో విజయవాడలో జరుగవలసివున్న దక్షిణ భారత క్రికెట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు మైసూరు జట్టు రాని కారణంగా వాయిదా పడినాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ సంఘం సహాయ కార్యదర్శి శ్రీ ఉ. నారాయణరావు ప్రకటించారు.

గుంటూరు జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

తెనాలి, సెప్టెంబరు 5: గుంటూరు జిల్లా, రైసుమిల్లర్ల సంఘం 1968—69 సం.నకు నూతన కార్యవర్గాన్ని యిటీవల ఎన్నుకున్నారు. శ్రీ మువ్వా వెంకటేశ్వర్లు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లాలోని అన్ని ప్రాంతములనుండి సుమారు 130 మంది సభ్యులు హాజరైరి. శాసనమండలి సభ్యుడు శ్రీ కె. లోకయ్య మూడు సంవత్సరములుగా జరిగిన సంఘ కార్యకలాపాలను సమీక్షించారు.

అనంతరము క్రిందివారితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు : శ్రీ బి. జి. అక్కిశెట్టి, ఉపాధ్యక్షుడు : శ్రీ కొమ్మినేని రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి: శ్రీ ఎస్. జి. కృష్ణారావు, సహాయ కార్యదర్శి : శ్రీ యేళ్ళ కోటేశ్వరరావు, కోశాధికారి : శ్రీ తుమ్మల నాగభూషణం

కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు మద్దుల నరసింహారావు, తుమ్మల చినచెంచయ్య, నల్బచేని సీతారామయ్య, తెల్లాకుల కోటేశ్వరరావు, మువ్వల రామకోటి, గుగ్గిలం సుబ్బారావు, మాచర్ల బసవరాజు, చావా వెంకట్రామయ్య, కొత్తూరి రంగనాయకులు, జెట్టి సాంబశివరావు, గొడవర్తి చెంచయ్య, పాలడుగు నుల్లిభాస్కరరావు, మొవ్వా సాంబశివరావు, గడ్డిపాటి ధర్మారావు, వజ్రాల కోటిరెడ్డి, మాలెంపాటి సుబ్బారావు ఎన్నికయ్యారు. (స్వ.వి)

అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యపై ప్రభుత్వ వైఖరి

అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభ కార్యాచరణ సంఘం విచారం

షిల్లాంగ్, సెప్టెంబరు 5: అస్సాంలోని కొండప్రాంతాలతో ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న తమ కోరికను సాధించుకునేందుకు అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభ ఏ రోజున అయినా సరే— సెప్టెంబరు 12 వ తేదీలోగా కూడా కావచ్చు— అహింసాయుతమైన ప్రత్యక్ష చర్య ప్రారంభించవచ్చునని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ స్టాన్లీనికొలస్‌రాయ్ నిన్న రాత్రి పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

తూరాలో రెండు రోజుల పాటు కొనసాగిన అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభ కార్యాచరణ సంఘ సమావేశానికి హాజరై తిరిగి వచ్చిన అనంతరం శ్రీ నికొలస్‌రాయ్ ఈ సంగతి చెప్పారు.

"అహింసాయుతమైన ప్రత్యక్షచర్య సత్యాగ్రహంద్వారా కొండప్రాంతాలనుంచి అస్సాం ప్రభుత్వాన్ని బహిష్కరించాలని" కార్యాచరణ సంఘం నిశ్చయించుకున్న విషయం తెలిసిందే.

పార్టీ అధ్యక్షుడు కెప్టెన్ విలియంసన్ సంగ్మా ఆధిపత్యాన కార్యాచరణ సంఘం అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమస్యపై ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన చర్చలను గూర్చి, ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటు కావాలనే తమ పార్టీ కోరికను గూర్చి కూలంకషంగా చర్చించినట్లు తెలుస్తోంది.

తదుపరి కార్యాచరణ సంఘం తన లక్ష్యాన్ని సాధించేందుకు అహింసాయుతమైన ప్రత్యక్ష చర్య సత్యాగ్రహం ప్రారంభించాలని ఏకగ్రీవముగా నిర్ణయించుకున్నది. మవుళికమైన అహింస విధానాన్ని తు. చ. తప్పకుండా అనుసరించవలసిందని తన కార్యకర్తలకు హెచ్చరించింది.

అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యపై తుది నిర్ణయానికి రావడంలో కేంద్రప్రభుత్వం ఒకటికి రెండుసార్లు విఫలమైనందుకు పార్టీ తీవ్ర విచారం వెల్లడిస్తున్నట్లు, కార్యాచరణ సంఘం తీర్మానం పేర్కొన్నది.

1967 జనవరి 13 వ తేదీ ప్రకటన అనంతరం గిరిజన నాయకులకు ఇవ్వబడిన ఖచ్చితమైన హామీలను ప్రస్తావించి, ఆ ప్రకటనసమసరించి ఆరు మాసాలలోగా అస్సాం రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిందని కార్యాచరణ సంఘం తెల్పింది.

అస్సాంరాష్ట్రపునర్వ్యవస్థీకరణవిషయమై 1967 జనవరినుంచి 1968 ఆగస్టువరకు గల మధ్య కాలంలో కేంద్రప్రభుత్వం తన వాగ్దానాన్ని నాలుగు సార్లు నెరవేర్చుకొనలేక పోయిందనీ, అందువల్లనే కొండ ప్రాంతాల నుంచి అస్సాం ప్రభుత్వాన్ని బహిష్కరించేందుకు తాము ఉద్యమం ప్రారంభించనున్నామనీ కూడా అది తెలియజేసింది.

ఇరాన్ భూకంప ప్రాంతాలు: రాజు పర్యటన

టెహ్రాన్, సెప్టెంబరు 5: ఇరవై వేలకు పైగా ఇరాన్ ప్రజలను పొట్టన పెట్టుకున్న భూకంపానికి గురియైన గ్రామీణ ప్రాంతాలను ఇరాన్‌రాజు, రాణి సందర్శించారు.

టర్కీలో భూకంపం సంభవించి 16 మంది మరణించారు. ఈ ప్రాంతాలకుపోర సహాయం అందజేయ బడ్డది. ఆగ్నేయ ఇరాన్‌లో శనివారం నుంచి యిప్పటి దాకా 50 భూకంపనాలు రికార్డు అయినాయి. 50 వేల మందికి పైగా గాయపడ్డారు. 1500 మందిని ఖననం చేశారు.

సజీవ సమాధి అయినవారి సంఖ్య అపారంగా ఉంది. 20 లక్షల మంది నివసించే ప్రాంతానికి యీ దెబ్బ తగిలింది.

షా మొహమ్మద్ రెజా పాహ్లావీ స్వయంగా రక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహారాణి ఫారాన్ డిబాపో వేలాది మందితో తమ రక్తాన్ని గాయపడ్డవారికి వినియోగించే నిమిత్తం బ్లడ్ బ్యాంకులో దానమిచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్ 81 వ జన్మదినోత్సవం

మద్రాసు, సెప్టెంబర్ 5: భారత్ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఈ రోజుకు 80 సంవత్సరాలు వచ్చాయి. ఈ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా దేశ వ్యాప్తముగా జరుపుతున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ సంఘం సభ్యులు నేటి ఉదయం డాక్టర్ రాధాకృష్ణన్ నివాస భవనానికి వెళ్ళి ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

భారత సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ కుమారమంగళం, తదితర అధికారులు, అనధికారులు శ్రీ రాధాకృష్ణన్‌ను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయులకు ఈ క్రింది విధంగా సందేశమిచ్చారు: "ప్రపంచం యావాదు భయాందోళనలు, అనుమానాలతోను నిండివున్నది. నైతిక విలువలు, ప్రమాణాలు పడిపోతున్నవి. ఈ దురదృష్టకరమైన పరిణామాన్నినివారించడానికి మానవులగుణాత్మక స్థాయిని పెంచాలి. ఈ విధిని ఉపాధ్యాయులే నిర్వర్తించాలి. ఈ లక్ష్య సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయగలరని ఆశిస్తున్నాను."

దినఫలం

నూతన వ్యవహారాలకు : సెప్టెంబరు 6 శుక్రవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 7 శనివారం తిథి మంచిది నక్షత్రం మంచిదికాదు. ప్రయాణాలకు : సెప్టెంబరు 6 శుక్రవారం తిథి మంచిదికాదు. నక్షత్రం సామాన్యం (సౌమ్యయోగం మంచిది) 7 శనివారం తిథిమంచిది. నక్షత్రం మంచిదికాదు. (కాలదండయోగం సామాన్యము) వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం : సెప్టెంబరు 6—క్షణం కూడా తీరుబడి లేకుండా, మీరు యెంతో కృషి చేస్తేనేగాని యే వ్యవహారమూ సానుకూలపడదు. వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. వ్యాపార రీత్యా చేసే ప్రయాణాలు శ్రమమీద పరిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో ఇతరులు చేసిన పొరబాట్లవల్ల మీకు యిబ్బంది కలుగుతుంది. తీర్థయాత్రలు చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు శ్రమమీద నెరవేరతాయి. విద్యార్థులు మొదటినుంచీ శ్రద్ధగా చదవడం అవసరం.

6-9-1968 శుక్రవారం

శక దిం. 1890 భాద్రపద మాసం 15

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. నూ

'ఉండమ్మా బొట్టుపెడతా'లో జానకి, జమున.

అవీ - ఇవీ - అన్నీ

అగ్గిమీద గుగ్గిలం

నవభారత్ ఫిలిం అనే సంస్థ "అగ్గిమీద గుగ్గిలం" అనే జానపద చిత్రాన్ని ఆగస్టునెల షెడ్యూలుతో పూర్తి చేసింది. ఈ చిత్రానికి కథ యస్. భావనారాయణ, జానపదచిత్రాల కథానాయకుడు కాంతారావుతో రాజశ్రీ, విజయలలితలు యిందులో నటిస్తున్నారు.

గుమ్మడి, శ్రీరంజని, రాజనాల, రావు కృష్ణ, రాజబాబు మొదలైన నటీనటులు గల అగ్గిమీద గుగ్గిలంలో మాటలు పింగళి నాగేంద్రరావు కావడం విశేషం. సంగీతం సత్యం. దర్శకత్వం జి. విశ్వనాథం. నిర్మాతలు పి. యస్. ప్రకాశరావు, అట్లూరి పూర్ణచంద్రరావు.

పేదరాశి పెద్దమ్మ

ఆగస్టు 15వ తేదీనాడు పేదరాశి పెద్దమ్మకు తొలిపాట రికార్డయింది. ఆ మరునాడు మరి రెండుపాటలు రికార్డయినాయి. నిర్మాత పింజల సుబ్బారావు. దర్శకుడు గిడుతూరి. కాంతారావు నాయకుడు. ఈ చిత్రం యొక్క షూటింగ్ వాహినిలో జరుగుతుంది.

కలకత్తాలో కళాకారుల ప్రదర్శన

పశ్చిమబెంగాల్‌లో సినిమా పరిశ్రమ తీరుతెన్నులలో ప్రభుత్వం జోక్యం చేసుకునిఅక్కడి థియేటర్‌లు బెంగాల్ చిత్రాలను అందరికి సమాన లాభాలు వచ్చేరీతి ప్రదర్శించేలా చూడమని కోరుతూ కలకత్తాలో రాజభవనం ముందు 200 మంది సినిమా నటులు, నాటకాల నటులు పెద్దయెత్తున ప్రదర్శనలు చేసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు.

శ్రీలంక సత్యం మరణం

సుప్రసిద్ధ హాస్యనటుడు శ్రీ లంకసత్యం హృద్రోగంతో 1968 ఆగస్టు 31వ తేదీ ఉదయం 7 గంటలకు మద్రాసు లేనాపేటలోని తమ నివాసగృహంలో మరణించారు. చనిపోయేనాటికి శ్రీ సత్యం వయస్సు 54 ఏండ్లు.

ఇంత వరకు శ్రీ సత్యం సుమారు ఒక వంద తెలుగు చిత్రాలలో హాస్యనటులుగా అగుపడ్డారు. 'బారిస్టరు పార్వతీశం'తో ఆయన తెలుగు చిత్ర రంగ ప్రవేశం నెలుపడం జరిగింది. జెమినీ వారి 'బాలనాగమ్మ' చిత్రంలో చాకలిరిప్పుడు పాత్ర ఆయనకు విశేషఖ్యాతి నార్జించిపెట్టింది.

శ్రీ సత్యం హాస్యనటులే కాక దర్శకులు కూడాను. 1939లో కలకత్తాలో తీయబడ్డ 'అమ్మ' చిత్రానికి శ్రీ సత్యం దర్శకుడు శ్రీ నిరంజన్‌పాల్‌కు సహాయకుడుగా పని చేశారు. 1946లో సీలంలో రూపొందిన తెలుగుచిత్రం 'భక్త తులసీదాసు'కు ఆయన దర్శకత్వాన్ని నిర్వహించారు. కొన్ని తమిళ చిత్రాలకు కూడా శ్రీ సత్యం దర్శకత్వం నెరపారు. నాటక రంగంలో అతనికి చాలా ప్రఖ్యాతి ఉన్నది. భార్య, కొడుకుముగ్గురు కుమార్తెలూఉన్నారు.

జోహార్ యిన్ బాంబే

ఐ. ఎస్. జోహార్ సానియా స్మాహ్నీ, రాజేంద్రనాథ్ ప్రభృతులు నటించిన జోహార్ చిత్రం "జోహార్ యిన్ బాంబే"కి ఉషా ఖన్నా సంగీతం సమకూర్చింది. ఈ చిత్రం యూస్టుమన్‌రంగుల చిత్రం. తెనుగుదేశంలో విడుదల కానున్న హిందీ చిత్రాలలో యిది ఒకటి.

'నిన్నే పెళ్ళాడుతా'లో రామారావు, భారతి.

చిత్రసమీక్ష:

నిన్నే పెళ్లాడుతా

జానపద చిత్రాలను నేర్పాంచిన విటలాచార్యకథ స్క్రీన్‌ప్లే నిర్వాణ నిధానుంచినఅతని కుమారుడు రోగన "అగ్గిదొర" జానపద చిత్రం తీసిన బి. వి. శ్రీనివాస్ దర్శకత్వం చేసిన నిన్నే పెళ్ళాడుతా చిత్రంలో హాస్య లీధర్వరపాలకు సముచిత స్థానం వుంటుందని వేరే చెప్పనక్కర్లేదు.

నగవాళ్ళంటే వాళ్ళ అపాచారంఅంటే ఆహ్వానించుకుంటూ వుండే ఒక ఆమ్మాయిని సంగీతంనాని ఒక అబ్బాయి సంగీత మాస్టరుగా ఆమె ఇంటికి వచ్చి చేరి తీసుకున్న యీ చిత్రం కథానాయకుడు తల్చిపి కూడా గుణపాఠం చెప్పగల వాడిగా బడింది.

ఆడవాళ్ళ పాపదాన భేదంలేకపోయాగా లాంగదీసుకోవాలని విధానాయకుడు యత్నించేయుటే చిత్రంలోని కథ.

చిత్రాన్ని హాస్యరసప్రధానంగా చేసి కథంతోపాటు సంగీతంకుండా యీచిత్రం ప్రధాన పాత్రధారులు ఎన్. టి. రామారావు, సావిత్రి, భారతిలతోపాటు రాజబాబు, రమణారెడ్డి, గిరిజ, రామమూర్తి, బాలకృష్ణ, విజయలలిత మొదలైనవారంతా హాస్యరసాయకుల స్థానాలు పోషించారు. రచయిత రాసిన జి. మూర్తి హాస్యం అనే పేర్ల వ్యక్తిద్వి కోసం మాలలో యెక్కువభాగం మొరటుగా రాయడం పంకోచించలేదు.

చిత్రంలో సూర్యకాంతం నటనక్రూరపాత్రలోను తదుపరి దయనీయమైన పరిస్థితులలో యిరుక్కున్నా క్రూర పాత్రలోను కూడా ప్రశంసనీయంగా వుంది. ఈ చిత్రంలో విజయలలితకు నటించే అవకాశం దొరుకుతుందేమోనని అనుకుంటూ వుండగానే మామూలుగా సెక్సుఅపీలు డ్యాన్స్ చేయించటం నిర్మాతల వ్యాపారదక్షతకు తార్కాణం. పాటలు నారాయణరెడ్డి, సంగీతం విజయకృష్ణమూర్తి. పర్యవేక్షణ: విశ్వనాథం, విజయకంబైన్స్‌వారు దీనిని ఆంధ్రలో విడుదలచేశారు.

—క్లాప్లాస్.

టి. ప్రకాశరావు దర్శకత్వంలో దేవానంద్

నిర్మాత శ్యామ్ భవుల్ చైన్స్ ప్రొడక్షన్స్ పేరిట తీస్తున్న చిత్రానికి టి. ప్రకాశరావు దర్శకుడు. శంకర్‌జైకిషన్‌లు సంగీతం నిర్వహిస్తున్న యీ చిత్రానికి దేవానంద్‌ను ఒప్పించాడు నిర్మాత. ఈ చిత్రంలో దేశభక్తి ప్రేరితమైన కథ వుంటుంది. కథకుడు కె. నారాయణ్.

కొత్తరకం దర్శకత్వం

తోగడ జర్నలిస్టులు, దరిమిలా సినీ నిర్మాత అయిన బి. కె. ఆదర్శ్ 'శ్యామా' నటిస్తున్న ఒక సన్నివేశంలో కొత్త రకం పద్ధతి అనుసరించాడు. రచయిత రాసిన మాటలు నటికి చెప్పలేదు. ఆ సందర్భంలో కోపంలో, ఆవేశంలో "నీకు ఏం మాటలొస్తే అవే అనేయి" అని శ్యామాకు చెప్పాడు. 'శ్యామా' 'బ్లాక్' అనే యీ చిత్రంలో క్రూరమైన సినతల్లి వేషం వేస్తున్నది. బాల నటుడు మాస్టరజను ఆమె చావబాదేసి తిడుతూన్నట్టు నటించాలి. సన్నివేశాన్ని శ్యామా సహజంగా నటించి ఆ సమయానికి వచ్చిన తిట్లు తిట్టింది. నటి దర్శకుడు కూడా రచయితకు అక్కరలేకుండా యీ సన్నివేశాన్ని నిభాయించేశారు. చాలా సంతృప్తి చెందారట. జయమాల, దేవదత్‌లు నటిస్తున్న యీ చిత్రానికి ఆకర్షణ శంకర్ జైకిషన్‌ల సంగీతం.

* * *

వామా మీనన్ వారిస్ అనే హిందీ చిత్రం నిర్మిస్తున్నారు. ఇందులో జితేంద్ర, హేమమాలిని నటిస్తున్నారు.

'బంగారు సంకెళ్లు'లో జమున.

సినీ సాహిత్యానికి విలువలు "ఆరుద్ర" సంకలనం

తెనుగు సినిమా సాహిత్యంలో విలువలను గురించిన సంకలనం ఒకటి తయారు చేయించాలనుకున్న ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ యీ భారాన్ని ఆరుద్రకు అప్పగించింది.

ఆరుద్రకు 15, 20 సంలుగా సినిమా పరిశ్రమలోను, సాహిత్యంతోనుకూడా పరిచయమున్నది. ఆయనకుగల యీ అనగాహనతో ఆరుద్ర యిప్పుడు తెనుగు సినిమాలు మొదలైన దగ్గరనుంచి యింతవరకు విడుదలైన సినిమాలకథలు, పాటలు మొదలైనవన్నీ సేకరిస్తున్నారు.

ఈ విషయం ఆ మధ్య హైదరాబాద్ ఫిలిం క్రిటిక్‌ల సంఘంలో మాట్లాడుతూ యీ రచయిత, కవి స్వయంగా ప్రకటించారు.

గుల్షన్ నందా మరొకకథ

అమ్మానోంకీ దునియా అనే పేరుతో గుల్షన్ నందా వ్రాసిన ఒక కథను వాడియా మూవిటోన్‌వారు నిర్మిస్తున్నారు.

'అగ్గిమీద గుగ్గిలం'లో కాశీనాథ్ తాతా, విజయలలిత.

లతామంగేష్కర్‌కు రాహుల్ దేవ్ బర్మన్ నేపథ్యగానం చేసిన వైనం

సంగీత దర్శకుడు బర్మన్ కుమారుడు సంగీత దర్శకుడు రాహుల్‌దేవ్‌బర్మన్ ఇటీవల లతామంగేష్కర్ స్థానంలో, ఆమె పాట పాడాడు. వామా ఫిలింస్ "వారిస్" చిత్రానికి లతా రఫీల డ్యూయెట్ పాటను, లతకు బదులుగా బర్మన్ రఫీలు పాడారు. ఈ పాట రికార్డింగ్‌కు బొంబాయిలో అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత లతామంగేష్కర్ అస్వస్థురాలైనట్లు, కబురు వచ్చింది. కాని ఈ పాట రికార్డింగ్ ఆపడానికి వీలులేని పరిస్థితి. మద్రాసులో చిత్రం తాలూకు షూటింగ్ అవుతున్నది. షూటింగ్ నిలిచిపోకుండా ఈ డ్యూయెట్‌ను రికార్డుచేసి అక్కడకు విమానంలో పంపారు.

సరే. సంగీత దర్శకుడు రాహుల్ బర్మన్ లతకు మారుగా కథానాయిక పాటను రఫీతో గొంతు కలిపి పాడేశాడు. పాట రికార్డయింది. ఓపు మద్రాసు వెళ్ళింది. హేమమాలిని, జితేంద్రలు ఈ రాహుల్ రఫీల పాటకు పెదాలు కదిపారు. అయితే ఈ పాటను ప్రేక్షకులు చూసే వేళకు లతామంగేష్కర్ గొంతే వినబడుతుంది తెండి.

ప్రసిద్ధ చిత్రం

సెప్టెంబర్ నాల్గవ వారంలో విడుదల చేయడానికి ప్రతిభావారి చిత్రం నిర్విరామంగా షూటింగ్ చేయబడుతోంది. యీ స్టూడియోలో ఫుల్‌స్కేల్ జెన్ సెట్ నొకదాన్ని యిటీవల కళాదర్శకుడు తోట వేశారు. యీ సెట్ ముప్పైవేల రూపాయల వ్యయంతోనిర్మించబడినది. రాజనాల, బాలయ్య, రమణారెడ్డి, గీతాంజలి, సచ్చు, ఆనందమోహన్ మరో 20 మంది మహాకాయులు, ఆంగ్లో ఇండియన్ వనితలు, వయ్యారాలొలికించే నృత్య బృందం, వివిధ దేశీయ సుందరాంగులు, ఎన్. టి. రామారావు, షీలాతో బాటు పాల్గొన్నారు. దర్శక—నిర్మాత యస్. డి. లాల్, కళాదర్శకుడు తోట, ఛాయా గ్రాహకుడు ప్రసాద్, సంగీతం దర్శకుడు టి. వి. రాజు.

చిత్రప్రియ (సినిమా పత్రిక)

"చిత్రప్రియ" అనే కొత్త సినిమా మాస పత్రిక సెప్టెంబర్ సంచిక మా కార్యాలయం చేరింది. 80 పైజీలు నెరగల యీ పత్రికలో ప్రశ్నోత్తరాలు మరి మామూలు సినిమా శీర్షికలన్నీ వున్నాయి. తాలాసంవత్సరాల ఫిలిం జర్నలిజం అనుభవంగల కొలను, డాక్టర్ సంపాదకత్వంలో వెలువడే యీ పత్రిక ముద్రణా గెటప్ ఆకర్షణీయంగా వున్నాయి. మద్రాసు—17 నుంచి వెలువడుతున్నది.

> వికేరి: మీ చిత్రం అంత బాగా పోయినట్లు లేదు అనుకుంటాను.
>
> నిర్మాత: కాదు మిస్టర్ కూడా అంతగా బాగుపోలేదుగాని అవార్డు వస్తుందనే నమ్మకంతోనా మాకుంది లేదు.

తెనుగులో 'సీలియస్'

అమెరికాలో నిక్‌కుమార్కి "సీలియస్" అనే చిత్రాన్ని తెనుగులో నిర్మిస్తున్నారు. నిర్మాత ఎ. పి. నేథ్. ఈ చిత్రంలో ఒక మంచి డాక్టర్, పరిజ్ఞానంతో ప్రేమికారునికి చికిత్సచేస్తూ, దారి పనులలో లభిస్తున్న సమస్యలు ఆసక్తికరంగా వుంటుంది. ఈ చిత్రంలో ప్రేమికారునిగా రామకృష్ణ నటించనున్నారు. సావిత్రి లేడీ డాక్టర్ వేషం వేయడమేగాక యీ చిత్రానికి దర్శకత్వం కూడా నిర్వహించనున్నారు. ఇంకా యీ చిత్రంలో నటం, ప్రభాకరరెడ్డి నటిస్తారు. సంగీతం టి. చలపతిరావు. ఈ చిత్రం షూటింగ్ వీనస్‌లో జరుగుతుంది.

'ముహూర్తబలం'లో ఒక దృశ్యం.

అమెరికా, రష్యాల సంయుక్త చిత్ర నిర్మాణం

మొట్టమొదటసారిగా అమెరికన్, రష్యన్ సంస్థలు రెండు సంయుక్తంగా సినిమా తీస్తున్నారు. ఈ చిత్రం యొక్క షూటింగు ప్రస్తుతం మాస్కోలో జరుగుతున్నది. ఈ చిత్రం అంతా రష్యాలోనే షూట్ చేస్తారు. అమెరికన్ సంస్థలు వార్నర్ బ్రదర్స్, సెవెన్ ఆర్ట్స్ యిందులో భాగస్వాములు.

సినిమాపేరు "తాచియుకోవ్‌స్కీ" ఇది 19వ శతాబ్దపు రష్యన్ సంగీతకారుని కథ. ఈ వేషాన్ని ప్రఖ్యాత రష్యన్ నటుడు ఇన్నోకెంటి స్మోక్తునోవ్‌స్కీ నటిస్తున్నాడు.

హేమా ఫిలిమ్స్ జానపదం

పాడగలవాడు, పారాడగలవాడు, స్వారి చేయ గలవాడు, సాము గరిడీలలో సాటిలేనివాడు అయోనిజుడై పుట్టినవాడైతే, అనన్యసాధ్యమయిన శారదా పీఠం—ధర్మ చక్రం—దక్కగలుగుతుందని విద్యానందునికి సరస్వతీదేవి సాక్షాత్కరించి చెబుతుంది. అదృష్టవశాన్న ఆ అయోనిజుడతనికి లభించాడు. సారంగుడని పేరు పెట్టి 'సరిగమ'లతో విద్యాభ్యాసం ప్రారంభించి అన్ని విద్యల్లో అద్వితీయుణ్ణి చేశాడు విద్యానందుడు. కోకిలాపురం సారంగుడు సకల విద్యా సంపన్నుడు కావడంతో సంబర పడిపోతుంది.

గోల్డెన్ స్టూడియోలో ఈ కోకిలాపుర రాజబాటల్ని సెట్‌వేసి జూలై నెలలో నిర్విరామంగా షూటింగ్ జరిపారు.

వివిధ ప్రాయాలలో సారంగుడు యీ విద్యల్లో ఎల్లా ప్రావీణ్యత సంపాదించాడో చిరంజీవి రాజా, ప్రతాపంపైన, పెద్దవాడైన సారంగుడుగా కాంతారావు మీదా యీ చిత్రీకరణ జరిపారు. దర్శకుడు వేదాంతం రాఘవయ్య. ఆర్థికపోటీకోసం 8పంచకళ్యాణివంటి గుర్రాలను,కర్ర,కత్తి, కసీస్తోటీ ప్రదర్శనలకు ఎంతోమంది స్టంటు వీరులను, సైనికులను పూరేగింపులు ఉత్సవాల్లో పాల్గొనేందుకు వందలాది జనాన్ని యీ సెట్ చిత్రీకరణలో ఉపయోగించారు.

వి. నాగయ్య—విద్యానందుడు, సత్యనారాయణ—అబేరి, ధూళిపాళ— విజయానందుడు రాజశ్రీ, రాజబాబు—సావేరి, మీనాకుమారి, ఖరహరప్రియ, విజయలలిత—దేవమనోహరి, బాలకృష్ణ, సూర్యం, జగ్గారావు, ధనశ్రీ, వీరమాచనేని బ్రదర్స్—కృష్ణారావు నటీ నటులు గూడా వివిధ దృశ్యాలలో యీ సెట్‌లో నటించారు. రాకుమార్తె—రాజశ్రీ—ఆర్థిక పోటీలో గెలుపొందిన సారంగుని—కాంతారావు—వలచి అతని చిత్ర పటం రచించి, అతని గాన మాధుర్యానికి తపించి ఎల్లాగైనాసరే ఆ వీరుని

'శ్రీరామకథ'లో అంజలీదేవి, జయలలిత

అమానత్ ఆఫ్రికాలో చిత్రీకరణ

శత్రాజిత్‌పాల్ తీస్తున్న "అమానత్" చిత్రంయొక్క అవుట్ డోర్ షూటింగ్ ఆఫ్రికాలో జరుగుతుంది. దీని నిమిత్తం యీ చిత్రం నటీనటబృందంవారు నవంబరులో బయలుదేరి ఆఫ్రికా వెళ్తారు.

ఆకాశవాణి

తెనుగులో వార్తలు: ఉ.7_00 మ. 1_50, సా.7_00.ఆంగ్లంలో వార్తలు: ఉ.6_40, 8_00 మ.1.30,సా.6_00), రా.8_00

శనివారం, సెప్టెంబరు 7

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ: –6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 అన్నమాచార్యుల కీర్తనలు 7.30 వాద్య సంగీతం 7.45 సంకీర్తనం 7.55 సూక్తి ముక్తావళి 8.30 వయొలిన్

మ: –12.30 కార్మికుల కార్యక్రమము 1.00 గానసుధ 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.30 బాలానందం.

సా: –6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో కార్యక్రమము 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 మళ్లె భ్రమరీయం 8.00 సంగీత చర్చ8.30 వయొలిన్ 9.30 సిద్ధేశ్వరీదేవి: గాత్రం 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

(కడప: –333.3 మీ)
(విశాఖపట్నం: –322.6 మీ)

సా: –5.55 నుండి రా: –11.40 వరకు.

(283 మీ)

ఉ: –2.00 చిత్రపట్సే 2.2 0 కన్నడ కార్యక్రమము 2.45 మరాటీ కార్యక్రమము

రా: – 7.30 ఆంధ్రాదాస్ అన్నే : ఖయాల్ 8.40 ఆంధ్రాదాస్ అన్నే : ఖయాల్ 9.00 చిత్రపట్సే 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ: –6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50పాలం పనులు 7.15 దేశభక్తి గేయం 7.30 పాల వెల్లి.

మ: –12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వాద్య బృందము.

సా: –5.55 స్థానిక ప్రకటనలు 6.15 సంప్రదాయ కీర్తనలు: దీక్షితదాస్ కీర్తనలు 7.15 పంటసీసులు 7.45 మల్లె భ్రమరీయం 8.00 కల్పిత 9.30 సిద్ధేశ్వరీదేవి : గాత్రం 11.05 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీ)

ఉ: –6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి 8.00 టి. రుక్మిణి : వయొలిన్ 9.00 మెల్లిపై 9.15 పి. ఎస్. సరోజిని : గాత్రం 9.45 పి.వి. నాగరాజు 10.15 వీణాయుగళం 10.30 మధురగీతం.

మ: –12.30 వేణువు 1.00 పి. ఎస్. సరోజిని : గాత్రం 1.30 వాద్యోత్సవ 1.45 చిత్రగానం

సా: –5.00 వేణువు 5.30 కార్మికుల కార్యక్రమము 6.15 కార్యక్రమ వివరణ 6.30 తపాల్‌పెట్టి 6.45 చిత్రగానం 8.00 సతీఅనసూయ 9.30 సిద్ధేశ్వరీదేవి : గాత్రం 11.00 జనగణమన.

6-9-68 నుండి
ఉదయం ఆటలో ప్రారంభం!
నవరంగ్, విజయవాడ
7 శని, 8 ఆదివారం కూడా
ఉదయం ఆటలు కంపు
రోజూ 3 ఆటలు

Liana... the lion-tamer, found him more fun than a three ring circus!

Casanova '70

A Joseph E. Levine presentation in Color

A GOODWIN RELEASE

ముందెన్నడూ కని విని ఎరుగనటువంటి

ప్రేమ రాత్రులు
(కలర్‌లో)

SUVARNA



Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada—3. Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada 5667 & 5226.